www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 5 మే 2024

8 పేజీలు

ఏలూరు

పశ్చిమ గోదావరి

‘చింతలపూడి’ కల నెరవేరుస్తా..!

నూజివీడులో పరిశ్రమల ఏర్పాటు

నూజివీడు నియోజకవర్గం మళ్లీ కృష్ణా జిల్లాలోకి

నూజివీడు సభలో చంద్రబాబు

నూజివీడు సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి, ముసునూరు

‘నూజివీడుకు నాగార్జునసాగర్ లెఫ్ట్ మెయిన్ కెనాల్ నుంచి నీరు రావాలంటే చాలా కష్టం.. గతంలో ఎన్నో ప్రయత్నాలు చేశాను.. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి మీ కలను నెరువేరుస్తా’ అంటూ టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన నూజివీడులో పర్యటించారు. హెలికాప్టర్‌లో 4.30 గంటలకు నూజివీడు చేరుకున్న చంద్రబాబు స్థానిక ప్రధాన సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభకు చేరుకున్నారు. తొలుత ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్, ఎంఎల్ఎ అభ్యర్థి కొలుసు పార్థసారథి మాట్లాడారు. నూజివీడు నియోజకవర్గంలోని సమస్యలను వివరించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ నూజివీడులో ఎంఎల్ఎ కొడుకు దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. మూడుసార్లు గెలిచినా నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. టిడిపి కుటుంబ సభ్యులపై దాడులకు తెగబడ్డారని తెలిపారు. వడ్డీతో సహా చెల్లించి తీరుతానన్నారు. చిన్న పని చేసినా కమీషన్లు దండుకున్నాడన్నారు. ముసునూరులో ఇసుక దోపిడీ, ఆగిరిపల్లిలో అక్రమ మైనింగ్, మట్టి దోపిడీ సాగించారన్నారు. చింతలపూడి పూర్తి చేస్తే నూజివీడు మామిడికి తిరుగు లేదన్నారు. ఈ నియోజకవర్గానికి నీరిచ్చే బాధ్యత తనదన్నారు. నూజివీడులో ట్రాఫిక్ సమస్యకు ఏకైక పరిష్కారం ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణామని తెలిపారు. నూజివీడులో తాగునీరు, డ్రెయినేజీ సమస్యలను పరిష్కారిస్తామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇవ్వడమే లక్ష్యంగా మల్లవల్లి ఇండస్ట్రీయల్ పార్క్ తీసుకొచ్చానన్నారు. కమీషన్ల కక్కుర్తితో వచ్చిన పరిశ్రమల్ని తరిమేశారన్నారు. బడుగు బలహీన వర్గాలకు కార్పొరేషన్ ద్వారా రుణాలిస్తామని, టిడ్కో ఇళ్లు ఉచితంగా ఇస్తామని తెలిపారు. నూజివీడును కృష్ణా జిల్లాలో కలపాలని కోరుతున్నారని, మీ కల నెరవేర్చే బాధ్యత తీసుకుంటానన్నారు. నిన్నటి వరకూ ఇన్‌ఛార్జిగా ఉన్న ముద్దరబోయిన వెంకటేశ్వరరావును రాజకీయంగా పైకి తీసుకొచ్చే బాధ్యత తనదన్నారు. ఆయన భవిష్యత్తు నాదని, గెలిపించే బాధ్యత మీదని అన్నారు.

‘పోస్టల్’ ఓటింగ్ ముప్పుతిప్పలు..!

ఏలూరు జిల్లాలో పరిస్థితిపై ఉద్యోగుల అసహనం

ఎక్కడ ఓటేయాలో స్పష్టత ఇవ్వని అధికారులు

రిటర్నింగ్ అధికారులకు సైతం అవగాహనలేని దుస్థితి

హెల్ప్‌డెస్క్ శూన్యం.. సమాధానం చెప్పేవారే కరువు

ఎండలో తీవ్ర ఇబ్బందులు పడి వెనక్కెళ్లిన ఉద్యోగులు

గణపవరం మండలంలో ఉద్యోగులకు చుక్కలు

ఉంగుటూరు ఫెసిలిటేషన్ సెంటర్‌లో హడావుడి

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

పోస్టల్ ఓటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లు చేయడంలోనూ, ఉద్యోగులు ఓటు ఎక్కడ వేయాలనే సమాచారం ఇవ్వడంలోనూ ఏలూరు జిల్లా అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. దీంతో శనివారం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు వెళ్లిన ఉద్యోగులు నరకయాతన అనుభవించారు. ఎక్కడ పని చేస్తే అక్కడే ఓటు వేయాలన్న సమాచారం ముందుగా ఉద్యోగులకు ఇవ్వలేదు. ముందురోజు కనీసం పత్రికా ప్రకటన కూడా ఇవ్వకుండా జిల్లాలోని ఎన్నికల అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారు. దీంతో ఉద్యోగులంతా తమకు ఓటుహక్కు ఉన్న సొంత నియోజకవర్గాలకు వెళ్లడంతో నానా ఇబ్బందులు పడ్డారు. ఫారం-12 ఇచ్చిన ఉద్యోగులు తమ నియోజకవర్గంలో ఓటు వేయాలా.. విధులు వేసిన చోట ఓటువేయాలా.. లేక శిక్షణ ఇస్తున్న చోట ఓటు వేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. రిటర్నింగ్ అధికారులను అడిగినా సరైన సమాధానం దొరక్కపోవడంతో ఓటు వేసేందుకు ఉదయం వచ్చిన ఉద్యోగులు సాయంత్రం వరకూ ఎండలో పడిగాపులు పడ్డారు. కొన్ని ఓట్లు జాబితాలో లేవని తీవ్ర ఇబ్బందులు పెట్టారు. మధ్యాహ్నం తర్వాత జాబితాలో 6లో..

11న భీమవరంలో అమిత్‌షా రోడ్‌షో

ప్రజాశక్తి - భీమవరం

భీమవరంలో ఈ నెల 11న కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్‌షా పర్యటించనున్నట్లు బిజెపి నరసాపురం ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ తెలిపారు. నరసయ్య అగ్రహారంలోని తన స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భీమవరంలో ఈ నెల 11న రోడ్‌షో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ చేస్తున్నామన్నారు. సమావేశంలో నేతలు తపనా చౌదరి, పాకా వెంకట సత్యనారాయణ, నార్ని తాతాజీ, కోమాట రవి పాల్గొన్నారు.

‘నీట్’కు సర్వం సిద్ధం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

వైద్య విద్యలో ప్రవేశానికి జాతీయస్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) యుజి పరీక్షకు అన్ని ఏర్పాట్లూ చేసినట్లు పరీక్షల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ వైఎస్ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా కేంద్రమైన ఏలూరులో సర్ సిఆర్‌రెడ్డి అటానమస్ కళాశాల, వట్లూరులోని సర్ సిఆర్‌రెడ్డి పాలిటెక్నిక్ కళాశాల, సత్రంపాడులోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో సెంటర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ పరీక్షకు మొత్తం 1,368 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల 20 నిమిషాల వరకు పరీక్ష జరుగుతుందని, ఉదయం 11 గంటల నుంచి 6లో..

ఫిట్స్‌తో ఉపాధి కూలీ మృతి

బిజెపి ప్రభుత్వ విధానాల ఫలితమేనని విమర్శలు

ప్రజాశక్తి - వీరవాసరం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీ పని ప్రదేశంలోనే మృతి చెందిన ఘటన వీరవాసరంలో చోటుచేసుకుంది. వీరవాసరం గ్రామానికి చెందిన మామిడిశెట్టి వాసు (45) ఎప్పటిలాగే శనివారం ఉపాధి పనులకు వెళ్లాడు. కొద్దిసేపటికి ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురై మూర్ఛ లక్షణాలతో వాసు అక్కడికక్కడే మృతి చెందాడు. భీమవరం ఆసుపత్రికి తీసుకెళ్లినా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో మృతదేహాన్ని తిరిగి ఇంటికి తీసుకొచ్చారు. స్థానికులతో ఎంతో చనువుగా ఉండే వాసు మరణం స్థానికులను కలిచివేసింది. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య శ్యామకుమారి ఆశా కార్యకర్తగా పని చేస్తోంది. వ్యవసాయ పనుల యాంత్రీకరణ వల్ల గ్రామాల్లో పనులు దొరకడం గగనమైంది. రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితుల నడుమ పేదలు ఉపాధి పనుల పట్ల ఆసక్తి చూపుతున్నారు. అయితే ఉపాధి పనుల్లో పని ప్రాంతంలో కూలీలకు కల్పించాల్సిన సదుపాయాలేమీ గతంలో వలె మోడీ ప్రభుత్వం కల్పించడం లేదు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్లే వాసు అస్వస్థతకు గురై మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. గ్రామానికి సుదూర ప్రాంతంలో ఉన్న పని ప్రదేశాలకు కూలీలు కాలి నడకన వెళ్తున్నారు. అక్కడ కూలీలు అస్వస్థతకు గురైతే సత్వరం చికిత్స అందించే సదుపాయాలేమీ ఉండటం లేదని వాపోతున్నారు. ఎండ వేడిమిని తట్టుకునేందుకు నీడ కోసం టెంట్లుగాని, తాగు నీరుగాని ఏర్పాటు చేయడం లేదని కూలీలు అంటున్నారు. ఇంటి నుండి పట్టుకెళ్లిన నీటితోనే గొంతు తడుపుకోవాల్సి వస్తోందని చెబుతున్నారు. ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం పదకొండు గంటల వరకు పని చేస్తున్నట్లు కూలీలు తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు కల్పించాల్సిన సదుపాయాలను సత్వరమే కల్పించాలని, వారి ప్రాణాలకు రక్షణ కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు.

పాలకొల్లు.. సమస్యలు కోకొల్లలు!

మధ్యపేజీల్లో..

పశ్చిమలో రేపటి నుంచి పోస్టల్ ఓటింగ్

8లో..

దేవుళ్లా.. భిచ్చగాళ్లా..!

8లో..

ఎన్నికల సిబ్బంది అందరికీ పోస్టల్ బ్యాలెట్

ఎవరూ ఆందోళన చెందొద్దు

ఏ నియోజకవర్గంలో పని చేసేవారు అక్కడే వినియోగించుకోవాలి

ఏలూరు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది అందరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తామని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చెప్పారు. ఏలూరు కోటదిబ్బలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోను ఆయా నియోజకవర్గ ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది, పోలీసు సిబ్బంది, అత్యవసర సేవలకు సంబంధించిన శాఖల సిబ్బందికి ఏ నియోజకవర్గంలో వారు పని చేస్తున్నారో ఆ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చన్నారు. జిల్లాలో అధికంగా ఏలూరు నియోజకవర్గంలో కోటదిబ్బలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో నాలుగు వేల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకుంటున్నారన్నారు. అందుకు తగిన విధంగా సదరు కేంద్రంలో నాలుగు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసి, ఎటువంటి రద్దీ లేకుండా టోకెన్ విధానంలో పోస్టల్ బ్యాలెట్ నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రంలో సిబ్బందికి ఎటువంటి అసౌకర్యమూ కలగకుండా టెంట్లు, తాగునీటి సౌకర్యం వంటివి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రంలో ఇంతవరకూ వెయ్యిమందికిపైగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకున్నారని, ఐదో తేదీ కూడా ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవచ్చన్నారు. పోలింగ్ ప్రక్రియపై సిబ్బందికి మే 4, 5 తేదీల్లో 6లో..



కూలీలకు మజ్జిగ అందిస్తున్న అధికారులు

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి - ముసునూరు

ఉపాధి కూలీలకు వేసవిలో సకల సౌకర్యాలు కల్పించాలని ఎంపిడిఒ చాగంటి పద్మావతి దేవి, ఎపిఒ టి.రోజ్ లీలాలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని గోపవరం గ్రామ పంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ చట్టం పనుల వద్ద కల్పిస్తున్న నీరు, నీడ, ప్రథమ చికిత్స బాక్స్ పరిశీలించారు. మస్టర్ వెరిఫికేషన్ చేస్తూ, కొలతలపై అవగాహన కల్పిస్తూ రోజుకి రూ.300లు వచ్చే విధంగా పనిచేయాలని సూచనలు ఇచ్చారు. వేసవిలో తీసుకోవలసిన తగు జాగ్రత్తలు గురించి వివరించారు. అనంతరం ఎండవేడికి ఉపశమనం కోసం వేతన దారులకు మజ్జిగ సరఫరా చేశారు.

ఇండియా వేదిక అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

సిపిఐ నాయకులు మామిళ్లపల్లి వసంతరావు

ప్రజాశక్తి - చింతలపూడి

ఇండియా వేదిక అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు పిలుపునిచ్చారు. చింతలపూడి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం దంతా కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వసంతరావు మాట్లాడుతూ దేశంలో లౌకికవాదం రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటే ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. ఈరోజు రాజ్యాంగం ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడిందని, అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 400 సీట్లు గెలుస్తున్నాం అన్నట్లు మేకపోతు గాంబీర్యం ప్రదర్శిస్తున్నారని, 400 సీట్లు కనుక బిజెపికి వస్తే ఇక భారతదేశంలో ఎన్నికలంటూ ఉండవని, అధ్యక్ష తరహా పాలన వస్తుందని, రిజర్వేషన్లను ఎత్తివేస్తారని తెలిపారు. కావున ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనాలంటే దేశవ్యాప్తంగా ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ రాష్ట్రంలో ప్రత్యక్షంగా టిడిపి, జనసేన, బిజెపితో పొత్తు పెట్టుకోగా, పరోక్షంగా వైసిపి కూడా బిజెపితోనే అంటగలుగుతుందని ఎన్‌డిఎ కూటమి, వైసిపిలకు వ్యతిరేకంగా ఇండియా వేదిక బరపరిచిన కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. ముందుగా నిన్న చనిపోయిన సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు ఆల్ ఇండియా కిసాన్ సభ కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ మృతికి సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి పుల్లూరి సోమశేఖర్, తొర్లపాటి బాబు, మండల కమిటీ సభ్యులు జంగా రామచంద్రారెడ్డి, బోడ వజ్రం, ఎస్‌కె.జానీ, కౌన్సిల్ సభ్యులు ఎం.నాగేశ్వరావు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీరుస్తున్న మజ్జిగ చలివేంద్రం

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లిలో స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రజల దాహార్తిని తీరుస్తుంది. శ్రీవిజయలక్ష్మి ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం యనమల అంకినీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ప్రజల, బాటసారుల దాహార్తిని తీరుస్తుంది. గత పది రోజులుగా చలివేంద్రం ద్వారా ప్రజలకు మజ్జిగ, మంచినీటిని సరఫరా చేస్తున్నారు. మధ్యాహ్నం సమయంలో ప్రతిరోజు మజ్జిగ సరఫరా చేస్తుండడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు, రహదారిన పోయే ద్విచక్ర వాహనదారులు ఆగి మజ్జిగ తీసుకుని, తిరిగి ప్రయాణం అవుతున్నారు. నిర్వాహకులు అంకినీడు చలివేంద్రాన్ని ప్రధాన రహదారుల్లో ఏర్పాటు చేయడంతో పెద్ద ఎత్తున ప్రజలు చలివేంద్రానికి వచ్చి తమ దాహార్తిని తీర్చుకుంటున్నారు. రోజురోజుకీ చలివేంద్రం వద్ద రద్దీ పెరగడంతో ఖర్చుకు ఏమాత్రం వెనుకాడకుండా అందుకు తగ్గ ఏర్పాట్లను నిర్వాహకులు అంకినీడు చేపడుతున్నారు. గత మూడు సంవత్సరాల నుంచి వరుసగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ, ప్రజల దాహార్తిని అంకినీడు తీరుస్తున్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం

FORMAT –C1

DECLARATION ABOUT CRIMINAL CASES:

(As per the Judgement dated 25th September 2018 of Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate : **GUDALA SRIHARI GOPALA RAO** alias **GOPI**
S/o. Simhachalam,
H.No. 2-22A, St.Mary's School
Church Road, Y.V.Garuvu, Palacole,
West Godavari District, Andhra Pradesh

Name of political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of Election : **Legislative Assembly of Andhra Pradesh**

*Name Constituency : **57 - PALACOLE CONSTITUENCY**

I, **GUDALA SRI HARI GOPALA RAO** alias **GOPI** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
NIL	NIL	NIL	NIL	NIL

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl. No	Name of Court & date (s) of Order (s)	DESCRIPTION OF OFFENCE(S) & PUNISHMENT IMPOSED	MAXIMUM PUNISHMENT IMPOSED
1.	Special Judicial II Class Magistrate Court, Bhimavaram (W.G.Dist.)	STC No. 177/2021, in Crime No. 8/2021 U/s APG-9 (1) Act, Case is convicted on 13-08-2022 and imposed fine of Rs. 300/-	Only fine of Rs. 300/-

FORMAT –C1

DECLARATION ABOUT CRIMINAL CASES:

(As per the Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate : **SRINIVAS BOLISETTY**
S/o. Satyanarayana (Late)
Door No. 4-164/18, Ganesh Nagar Road,
Ward-1, Tadepalligudem - 534101,
West Godavari District, Andhra Pradesh

Name of political party : **JANASENA PARTY**

Name of Election : **Legislative Assembly of Andhra Pradesh (State)**

*Name Constituency : **62 - TADEPALLIGUDEM**

I, **SRINIVAS BOLISETTY,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	1st Additional Civil Judge (Junior Division) Court, Tadepalligudem	Case is pending trail vide CC No. 309/2022 crime No. 692/2021, Dtd. 23-09-2021 of Tadepalligudem Town Police Station	Case is pending trail	Under Section 342, 427, 506, 109 r/w 149 IPC Wrongfully confined and mischief causing damage and threatened with dire consequences along with others
2.	Not applicable (under stay by Hon'ble High Court)	Cr. No. 42/2020, Dtd. 18-01-2020 of Tadepalligudem Town Police Station	The Hon'ble High Court Stay pending vide CRLP No. 495/2020	U/s 353 IPC Assault or uses criminal force to the public servant in the execution of his duties
3.	Not Applicable (Under Investigation)	Cr.No. 1/2012, Dtd. 01-01-2012 in Tadepalligudem Town Police Station	Not filed charge sheet and pending investigation	Under Section 448, 427, 380, 323, 506 (2) r/w 34 IPC Criminally house tress passed and mischief causing damage and committed theft and voluntarily causes hurt and criminal intimidation along with others
4.	1st Additional Civil Judge (Junior Division) Court, Tadepalligudem	Cr. No. 69/2010 in Tadepalligudem Town Police Station CC No. 588/10	Trial not yet started	U/s 3 and 4 of APG Act, 1974 Suspected to be gaming in the house

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Case No.	Name of Court & date (s) of Order (s)	DESCRIPTION OF OFFENCE(S) & PUNISHMENT IMPOSED	MAXIMUM PUNISHMENT IMPOSED
1.	Not Applicable	Not Applicable	Not Applicable
2.	Not Applicable	Not Applicable	Not Applicable
3.	Not Applicable	Not Applicable	Not Applicable
4.	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/-

SRINIVAS BOLISETTY

JANASENA PARTY MLA CONTESTING CANDIDATE
ANDHRA PRADESH STATE LEGISLATIVE ASSEMBLY 2024

ప్రచారంలో మాదవనాయుడు, నాయకర్

నాయకర్‌ను గెలిపించాలి
మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు

ప్రజాశక్తి - నరసాపురం

జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్‌ను గెలిపించాలని మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. శనివారం మండలంలోని సరిపల్లి గ్రామంలో జనసేన అభ్యర్థి గెలుపు కోసం మాజీ ఎంఎల్‌ఎ బందారు మాధవ నాయుడు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎంఎల్‌ఎ బందారు మాధవ నాయుడు, జనసేన రాష్ట్ర కార్యదర్శి చాంగటి చిన్నా, బొమ్మిడి నాయకర్ సతీమణి బొమ్మిడి సునీత ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.

కొడాలి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - ముదినేపల్లి

నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇన్‌ఛార్జి కొడాలి వినోద్ ఆధ్వర్యంలో మూడో రోజు శనివారం ముదినేపల్లిలో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, జరగబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ కమలం గుర్తుపై, అలాగే ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి వారిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. టిడిపి తరుపున అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తంటేపూడి చార్లీ బాబు, దండుబోయిన చలమయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే భవిష్యత్తు..
ఎంఎల్‌ఎ అభ్యర్థి మార్టిన్ లూథర్

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

ఎన్‌డిఎ కూటమి, వైసిపి రాష్ట్రాన్ని నాశనం చేశాయని కాంగ్రెస్‌తోనే రాష్ట్ర భవిష్యత్ ఉందని కాంగ్రెస్ ఎంఎల్‌ఎ అభ్యర్థి మార్టిన్ లూథర్ అన్నారు. లైన్ గోపాలపురం, కప్పలకుంటా, మాహాదేవపురం, రాజుపాలెం గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి జ్యేష్ఠ సతీష్ బాబు, సిపిఎం నాయకులు ఆర్.లింగరాజు, భాస్కరరావు, గన్నిన రామారాయుడు, మట్టపర్తి రామ్మోహనరావు, వెలగా రామకృష్ణ, గుత్తికొండ సూరిబాబు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యాన ఫ్యామిలీ గుడారం ఏర్పాటు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో మాత శిశు విభాగం వద్ద శనివారం వేసవి నుంచి ప్రజలు సేద తీరడానికి రెడ్ క్రాస్ సిబ్బంది ఫ్యామిలీ గుడారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్‌క్రాస్ కార్యదర్శి కెబి సీతారాం మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఛైర్మన్ కృష్ణారెడ్డి ఆదేశాలతో, రాష్ట్ర రెడ్‌క్రాస్ శాఖ సహకారంతో జిల్లాలోని ముఖ్య పట్టణాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు, జన సంచారం ఎక్కువగా ఉండే కార్యాలయాల వద్ద ప్రజలు ఎండలు బారిన పడకుండా సేద తీరడానికి ఫ్యామిలీ గుడారాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

పెన్షన్ పేరుతో ప్రాణాలు తీస్తారా?
ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ప్రతినెలా ఇచ్చే పెన్షన్‌ను ఇళ్లవద్ద ఇవ్వకుండా బ్యాంకుల్లో తీసుకోమనటం బాధాకరమని, ఆటోల్లో, కాలినడకన 47 డిగ్రీల ఎండలో వృద్ధులను బ్యాంకులకు వెళ్లమని ప్రాణాలు తీస్తారా? అని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది వృద్ధులకు, వికలాంగులకు దారుణమైన చర్య అని, ఫలితంగా రాష్ట్రంలోనూ, జిల్లాలోనూ కొంతమంది చనిపోయారని, పోలవరం పంచాయతీలో బాపూజీ కాలనీకి చెందిన కస్తూరి కడమ్మ వితంతు పెన్షన్ కు వెళ్లి వడదెబ్బతో మరణించిందని, ఆమె మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం ప్రకటిస్తుందని అన్నారు. ప్రత్యేకించి ఏజెన్సీ ప్రాంతాల్లో బ్యాంకుల వద్దకు ఐదు నుంచి 25 కిలోమీటర్ల పైబడి ప్రయాణం చేయాల్సి వస్తుందని, ఫలితంగా రవాణా ఖర్చులు 50 నుంచి 200 వరకు అవుతున్నాయని వాపోయారు. పైపెచ్చు బ్యాంకుల్లో గంటల తరబడి క్యూలో నిలవడం ఒక ఎత్తు అయితే బ్యాంకుల్లో మిగిలిన సర్వీసులకు డబ్బులు కోత విధించినట్లే దీనికి కూడా కోత విధించడం అన్యాయం అన్నారు. హోం ఓటింగ్ పెట్టిన ప్రభుత్వం, ఎన్నికల అధికారులు ప్రతినెలా ఇచ్చినట్లే ఇప్పుడు కూడా ఇళ్ల వద్దకు వెళ్లి ఎందుకు ఇవ్వలేరని ప్రశ్నించారు. వచ్చే నెలలో, అలాగే మిగిలినవారికి అయినా ఇళ్లవద్దే పెన్షన్ అందించే చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని తెలిపారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తా : నోబుల్

ప్రజాశక్తి - ముదినేపల్లి

గ్రామాల్లోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తానని కాంగ్రెస్ కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి బొడ్డు నోబుల్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని వి.రావిగుంట, వాడవల్లి గ్రామాల్లో విజయీభవ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ ఎంఎల్‌ఎ అభ్యర్థి బొడ్డు నోబుల్ సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని, గ్రామానికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తానని, ముఖ్యంగా తాగునీరు, సీసీరోడ్డు వంటి వాటిపై దృష్టి పెట్టి ప్రతి గ్రామాన్ని తన సొంత గ్రామంలా భావించి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామం తమ వెంటే ఉంటుందని, తామంతా నోబుల్ నాయకత్వం కావాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నోబుల్

రామారావును గెలిపించాలి
సిపిఎం పట్టణ కార్యదర్శి పివి ప్రతాప్

ప్రజాశక్తి - తణుకురూరల్

ఎపికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు కావాలంటే ఇండియా వేదిక తరపున సిపిఎం, సిపిఐ బలపరచిన కాంగ్రెస్ అభ్యర్థి కడలి రామారావుని గెలిపించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పివి ప్రతాప్ విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక రైల్వేస్టేషన్‌లో పనిచేస్తున్న కార్మికులను, ప్రయాణికులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కడలి రామారావుకి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు రావాలంటే, ప్రభుత్వ రంగం ఉండాలంటే, రైతుల సమస్యలు పరిష్కారం కావాలంటే కాంగ్రెస్‌కే ఓట్లు వేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పివి ప్రతాప్ మాట్లాడుతూ గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం వల్ల ఎపికి ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. ప్రత్యేక హోదా ఇస్తామని ఎపి ప్రజలను మోసం చేశారన్నారు. నేటికీ విభజన హామీలు అమలు చేయలేదని పేర్కొన్నారు. కార్మికులు చట్టాలు రద్దు చేసి, 4 లేబర్ కోడ్స్‌గా మార్చి హక్కులు లేకుండా మోడీ చేశారన్నారు. రైతులు గత అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నప్పటికీ నేటికీ కనీస మద్దతు ధర ఇవ్వలేదని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి కడలి రామారావు మాట్లాడుతూ తాను కూడా ఒక కార్మికుడినని, కార్మికుల కష్టాలు తెలుసనని తెలిపారు. సిపిఎం పోరాటం చేస్తున్న అన్ని సమస్యలు రాహుల్‌గాంధీ పరిష్కారం కోసం మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్‌కి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుబ్బల గోపి, పి.దక్షిణామూర్తి, పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న రామారావు

సొంతింటి కల నెరవేర్చటమే లక్ష్యం
టిడ్కో లబ్ధిదారులకు ఎంఎల్‌ఎ నిమ్మల భరోసా

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లులో పేదలు, మహిళల సొంత ఇంటి కల తీరేలా వచ్చే శ్రావణమాసం ఆగస్టులో అందరికీ ఉచితంగా టిడ్కో ఇళ్లను అప్పగించి గృహప్రవేశాలు చేయించే బాధ్యత తనదని ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు భరోసా ఇచ్చారు. ఇంటింటి పాదయాత్రలో భాగంగా పాలకొల్లు పట్టణ టిడ్కో గృహాల కాలనీలో టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో నిరుపేదలు, మహిళలకు సొంతింటి కల తీరేలా టిడ్కో గృహాలను 90 శాతం నిర్మాణాలను పూర్తి చేశామన్నారు. మరో 3 నెలల్లో మిగిలిన 10 శాతం పనులు పూర్తి కావలసి ఉండగా దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడంతో ఈ ఐదేళ్లలో రూపాయి పని నోచుకోలేదన్నారు. తనని గెలిపిస్తే శ్రావణమాసంలో ఇళ్లు అందజేస్తామని, రామానాయుడు గెలుపు పాలకొల్లు గెలుపు, రామానాయుడు గెలుపు టిడ్కో గృహాల గెలుపు అని నిమ్మల తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో ఎంఎల్‌ఎ సతీమణి సూర్య కుమారి, నాయకులు అల్లం తాతాజీ, పెండుర్తి రమేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు జివి పాల్గొన్నారు.

ప్రచారంలో నిమ్మల

పోడూరు: అందర్నీ పలకరిస్తూ, కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చెబుతూ, ఓటు వేయమని కోరుతూ టిడిపి పాలకొల్లు ఎంఎల్‌ఎ అభ్యర్థి నిమ్మల రామానాయుడు వినూత్న ప్రచారం నిర్వహించారు. వ్యవసాయ కూలీగా మారి కాలువ బాగుచేత, ధాన్యం బస్తాల ఎగుమతి వంటి పనులను కార్మికులతో కలిసి చేశారు. అందర్నీ పలకరిస్తూ కూటమి ప్రభుత్వంలో అమలు జరిగే పథకాలు వివరిస్తూ సేవకునిగా పనిచేస్తున్న తనని మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని అభ్యర్థించారు. మన పాలకొల్లు మన రామానాయుడు ఇంటింటి పాదయాత్రలో భాగంగా శనివారం పోడూరు మండలం జిన్నూరు, మట్టపర్రు, యలమంచిలి మండలం పెనుమర్రు గ్రామాల్లో టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులతో కలిసి సైకిల్‌పై విస్తృతంగా పర్యటించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ పాల్గొన్నారు.

మళ్లీ వైసిపిని గెలిపించాలి
ఎంఎల్‌ఎ వాసు బాబు

ప్రజాశక్తి - గణపవరం

ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలంటే వైసిపి ఎన్నికల గుర్తు ఫ్యాన్‌కు ఓటు వేసి గెలిపించాలని వైసిపి ఉంగుటూరు నియోజకవర్గ ఎంఎల్‌ఎ అభ్యర్థి పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు) అన్నారు. శనివారం మండలంలోని కాశిపాడు, చిలకంపాడు, వీరేశ్వర పురం, వాకపల్లి, వల్లూరు, గణపవరం, కొత్తపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాల అభివృద్ధిని వివరిస్తూ జగనన్న మేనిఫెస్టోని ప్రజలకు తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని సంక్షేమ ఫలాలు అందాలంటే ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. టిడిపి మోసపూరిత మాటలు వినకుండా సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, వైసిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి
కాంగ్రెస్ అభ్యర్థి మార్నీడి బాబ్జి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌ని గెలిపించండని కాంగ్రెస్ తాడేపల్లిగూడెం ఎంఎల్‌ఎ అభ్యర్థి మార్నీడి శేఖర్(బాబ్జి) అన్నారు. శనివారం స్థానిక శివాలయం వీధి, కుంచనపల్లి, గవర్నమెంట్ హాస్పటల్ ప్రాంతాల్లో గడపగడపకూ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ కాంగ్రెస్ వల్లే రాష్ట్రం, తాడేపల్లిగూడెం అభివృద్ధి చెందుతుందని, సరైన నాయకుడు ఎంచుకుంటేనే సమాజం బాగుంటుందని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని, అభివృద్ధి చేసే నాయకున్ని ఎంచుకోవాలని ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

అప్రమత్తంగా ఉండాలి
రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎంఎల్‌ఎ ముదునూరి ప్రసాదరాజు

ప్రజాశక్తి - నరసాపురం

నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమం అడ్డుకోవడానికి అందరూ ఏకమై వస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎంఎల్‌ఎ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని యర్రంశెట్టి వారి పాలెంలో ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ముదునూరి ప్రసాదరాజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ మోసపూరిత హామీలతో, అబద్ధపు వాగ్దానాలతో ఆరుగురు కలిసి వస్తున్నారన్నారు. పని చేసే ఓటు అడుగుతున్నారని తెలిపారు. అండగా ఉండండి మరింత అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నరసాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానన్నారు. ఎంపిసి ఛైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, బొక్కా రాధకృష్ణ, దొంగ మురళీకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పనిచేస్తున్న నా భర్తను ఎంఎల్‌ఎగా మరోసారి గెలిపించాలని ముదునూరి ప్రసాదరాజు సతీమణి ముదునూరి శారద వాణి కోరారు. పట్టణంలోని 8వ వార్డులో ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బర్రె వెంకట రమణ, బర్రె జయరాజు పాల్గొన్నారు.

చింతమనేని ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - ఏలూరు టౌన్, దెందులూరు

దెందులూరు నియోజకవర్గంలో టిడిపి దెందులూరు ఎంఎల్‌ఎ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. శనివారం దెందులూరు నియోజకవర్గంలోని దెందులూరు గ్రామంలో పదో వార్డ్ సెంటర్ వెలమ పేటలో టిడిపి గ్రామ అధ్యక్షుడు ఇప్పిలి వెంకటేశ్వర యాదవ్, టిడిపి సీనియర్ నేత సంపంగి వేణుగోపాల్ తిలక్‌ల ఆధ్వర్యంలో టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. అనంతరం లైబ్రరీ సెంటర్‌లో దెందులూరు ఎంపిటిసి పెనుబోయిన శేషారత్నం, గ్రామ సర్పంచి తోట ఏసమ్మ, బిసి సంఘం నేత కొలుసు నాని, విద్యార్థి భాగం ఏలూరు పార్లమెంటు అధ్యక్షుడు పెనుబోయిన మహేష్ యాదవులతో కలిసి చింతమనేని ప్రభాకర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం కమ్మ పేటలో నియోజవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి గారపాటి కొండయ్య చౌదరి, అలుగులగూడెంలో దళిత సంఘం నేత దాసే శ్రీను, ముస్లిం బజార్లో మైనార్టీ సెల్ నేత షేక్ జబీర్ అహ్మద్, అనంతరం వార్డు సభ్యులు బాలు యాదవ్, సత్యనారాయణపురం గ్రామంలో ప్రముఖ వ్యాపారవేత్త, టిడిపి సీనియర్ నేత కలపాల చంద్రశేఖర్ బుజ్జి ఆధ్వర్యంలో చింతమనేని ప్రభాకర్ కు భారీ గజమాలతో ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్, పార్టీ మండల కార్యదర్శి నాగబోయిన సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

కాంగ్రెస్ ఉంగుటూరు ఎంఎల్ఎ అభ్యర్థి హరికుమార్‌రాజు

ప్రచారంలో హరికుమార్‌రాజు

ప్రజాశక్తి - గణపవరం

నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ ఉంగటూరు ఎంఎల్ఎ అభ్యర్థి హరికుమార్‌రాజు అన్నారు. మండలంలోని జల్లి కాకినాడ, ముప్పర్తిపాడు, కేశవరం, వెంకటరాజపురం గ్రామాల్లో ఆయన శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరికుమార్‌రాజు, సిపిఎం నాయకులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరికుమార్‌రాజు, సిపిఎం మండల కార్యదర్శి పి.నరసింహమూర్తి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని, దాని పొత్తు, తొత్తు పార్టీలను ఓడించకపోతే ప్రజల భవిష్యత్తు గాఢాంధకారంలోకి వెళ్లిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మేడిశెట్టి పెంటారావు, ఎం.ఓంకారమ్మ, కె.సత్యవతి లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు జి.చంద్రశేఖం పాల్గొన్నారు.

హరికుమార్‌రాజును గెలిపించాలని ప్రచారం

నిడమర్రు :రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ఉంగుటూరు ఎంఎల్ఎ అభ్యర్థి హరికుమార్‌రాజును గెలిపించాలని కోరుతూ సిపిఎం నాయకులు నిడమర్రు, పెదనిండ్రకొలను గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ నారపల్లి రమణారావు మాట్లాడుతూ హక్కులను కాలరాస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని, దాని పొత్తు, తొత్తు పార్టీలను ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో గవర సత్యనారాయణ, రామవరపు శ్రీను, మోహన్, శ్రీను పాల్గొన్నారు.

బిజెపిని ఓడించాలి : కాంగ్రెస్ ఎంపీ, ఎంఎల్ఎ అభ్యర్థులు

మాట్లాడుతున్న ఎంపీ, ఎంఎల్ఎ అభ్యర్థులు

ప్రజాశక్తి - ముసునూరు

కేంద్రంలో బిజెపిని ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ ఏలూరు ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య, నూజివీడు ఎంఎల్ఎ అభ్యర్థి మరీదు కృష్ణ అన్నారు. మండలంలోని వలసపల్లి, ముసునూరు, చింతలపల్లి, చెక్కపల్లి, లోపూడి, అక్కిరెడ్డిగూడెం, రమణక్కపేట గ్రామాల్లో వారు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకొచ్చాక మోడి జిఎస్‌టి పెట్టి ప్రతి వ్యక్తిపై పన్నుల భారం పెంచాడన్నారు. ధరలు విపరీతంగా పెరిగిపోయాయయని, రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించడంలేదని చెప్పారు. ఉపాధి హామీ చట్టం పని దినాలను తగ్గించారని, నల్ల చట్టాలను ప్రవేశపెట్టారన్నారు. రానున్న ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.రాజు, సిపిఐ నాయకులు బి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో కంభం విజయరాజు ప్రచారం

ప్రచారంలో విజయరాజు

ప్రజాశక్తి - కామవరపుకోట

కామవరపుకోట మండలంలోని జలపవారిగూడెం, అంకాలంపాడు, కామవరపుకోట పాత సినిమా హాల్ సెంటర్, ఈస్ట్ ఏడవల్లిలో వైసిపి చింతలపూడి ఎంఎల్ఎ అభ్యర్థి కంభం విజయరాజు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చింతలపూడి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో తనను ఎంఎల్ఎగా గెలిపించాలని కోరారు. వైసిపి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కోటగిరి శ్రీధర్, మద్ది ఆంజనేయ స్వామి ఆలయ ఛైర్మన్ కేసరి సరిత భాస్కర్ రెడ్డి, జెడ్‌పిటిసి సభ్యులు కడిమి రమేష్, వైసిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిసిల అభ్యున్నతికి టిడిపి కృషి : ఆరిమిల్లి రాధాకృష్ణ

అభివాదం చేస్తున్న ఆరిమిల్లి, బిసి సంఘం నాయకులు

ప్రజాశక్తి - తణుకు రూరల్

బిసిల అభ్యున్నతికి మొదటి నుంచి పాటు పడుతున్న పార్టీ తెలుగుదేశం అని తణుకు మాజీ ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. రాష్ట్ర చరిత్రలో బిసిలను రాజకీయాల్లోకి తీసుకొచ్చి పదవులు ఇచ్చి ప్రోత్సహించిన పార్టీ టిడిపి అని ఆయన గుర్తు చేశారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకరరావు నాయకత్వంలోని ఆ సంఘం నాయకులు తణుకులోని కూటమి ఉమ్మడి ఎన్నికల కార్యాలయంలో ఆరిమిల్లి రాధాకృష్ణను శనివారం కలిశారు. వచ్చే ఎన్నికల్లో పూర్తిస్థాయిలో టిడిపి కూటమికి మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. అనంతరం బిసి సంక్షేమ సంఘం నాయకులతో కలిసి స్థానిక కార్యాలయంలో ఆరిమిల్లి రాధాకృష్ణ విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బిసిలపై దాడులు నివారించేందుకు బిసి రక్షణ చట్టం తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు శంకరరావు, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దొమ్మేటి వెంకట సుధాకర్, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, పశ్చిమగోదావరి జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు తమరపు సత్యనారాయణ, బిసి నాయకులు పాల్గొన్నారు.

మండపాకలో ఆరిమిల్లి రాధాకృష్ణ సతీమణి ప్రచారం

తణుకు రూరల్ :తణుకు నియోజకవర్గంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని, వైసిపిని గద్దె దించడం ఖాయమైందని టిడిపి తణుకు ఎంఎల్ఎ అభ్యరి రాధాకృష్ణ సతీమణి కృష్ణతులసి అన్నారు. మండలంలోని మండపాక గ్రామంలో ఆమె శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణతులసి మాట్లాడుతూ ఎన్నికల్లో టిడిపి కూటమిని గెలిపించాలని కోరారు.

టిడిపి కూటమి విజయానికి కృషి చేయాలి

గౌడ శెట్టిబలిజ సంఘాల ఆత్మీయ సమావేశంలో పితాని


మాట్లాడుతున్న పితాని సత్యనారాయణ

ప్రజాశక్తి - మొగల్తూరు

టిడిపి కూటమి విజయమే లక్ష్యంగా అందరూ పని చేయాలని టిడిపి ఆచంట ఎంఎల్ఎ అభ్యర్థి పితాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. మొగల్తూరులోని టిడిపి మండలాధ్యక్షుడు గోపాల్ నాగరాజు కార్యాలయంలో శనివారం సాయంత్రం నిర్వహించిన గౌడ శెట్టిబలిజ సంఘాల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టిడిపి కూటమిని గెలిపించాలని కోరారు. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ టిడిపి కూటమిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తూరు రామరాజు, కొవ్వలి రామ్మోహన్‌నాయుడు, సత్యనారాయణ, జోగి పండు, పాల రాంబాబు, ముత్యాలరావు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో పితాని కోడలు ప్రచారం

పెనుమంట్ర : టిడిపి కూటమితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని టిడిపి ఆచంట ఎంఎల్ఎ అభ్యర్థి పితాని సత్యనారాయణ కోడలు నాగ సాహితీ అన్నారు. మండలంలోని కొయ్యేటిపాడు, సత్యవరం గ్రామాల్లో ఆమె శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి సత్తి సాయి ఆదినారాయణరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు తమానంపూడి శ్రీరామదుర్గారెడ్డి, సుందరరావు, దొంగ శ్రీనివాస్, సొసైటీ మాజీ అధ్యక్షులు సత్తి బావిరెడ్డి, తేతలి రాజారెడ్డి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలకొల్లు.. సమస్యలు కోకొల్లలు

పాలకొల్లు నియోజకవర్గంలో ఉద్దండులైన రాజకీయ నేతలు ఉన్నారు. పంచారామాల్లో ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా, సినీ కళాకారులకు నిలయంగా ఉంది. అలాగే అనేక సమస్యలకూ నిలయంగానే ఉంది పాలకొల్లు నియోజకవర్గం. ప్రధానంగా సాగు, తాగు నీటి ఇబ్బందులతో ప్రజలు సతమతమవుతున్నారు. విజ్జేశ్వరం నుంచి నేరుగా పైపులైన్ ద్వారా తాగునీరు అందించే ప్రాజెక్టు కలగానే మిగిలింది. రోడ్లు అధ్వానంగానే ఉన్నాయి. పట్టణంలో మురుగు పోయేందుకు మొదలుపెట్టిన దమయపర్తి డ్రెయిన్ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతూనే ఉన్నాయి. వర్షం వస్తే రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. నియోజకవర్గానికి 220 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ లేకపోవడంతో విద్యుత్ కోతలూ తప్పడంలేదు. తీవ్ర ట్రాఫిక్ సమస్యతోనూ ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా తమ సమస్యలు పరిష్కారం కావడంలేదని నియోజకవర్గ ప్రజలు నిరాశతో ఉన్నారు.

నియోజకవర్గంలో నానాటికీ పేరుకుపోతున్న వైనం
తాగు, సాగు నీటికి తప్పని ఇబ్బందులు
వేధిస్తోన్న మురుగు, రోడ్లు, డంపింగ్‌యార్డ్ సమస్యలు
ట్రాఫిక్ సమస్య జఠిలమే

పంట కాలువలో పేరుకుపోతున్న చెత్త

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు నియోజకవర్గంలో ఉద్దండులైన రాజకీయ నేతలు ఉన్నా అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పంచారామాల్లో ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా, సినీ కళాకారులకు నిలయంగా ఉన్న పాలకొల్లు నియోజకవర్గం సమస్యలకూ నిలయంగానే మారింది. నియోజకవర్గ ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో సరైన తాగునీటి సదుపాయం లేకపోవడంతో వందలాది మంది పాలకొల్లు పట్టణానికి నిత్యం సైకిల్, బైక్, రిక్షాలపై వచ్చి తాగునీరు తీసుకెళ్తారు. పాలకొల్లులో సరైన విద్య, వైద్య సౌకర్యం లేక భీమవరం, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, హైదరాబాద్, చెన్నై వంటి ప్రాంతాలకు విద్యార్థులు, రోగులు తరలిపోతున్నారు.

ప్రారంభం కాని 100 పడకల ఆసుపత్రి

పాలకొల్లులో 1966లో నిర్మించిన ప్రభుత్వాసుపత్రికి విశాల స్థలం ఉన్నా ఇప్పటివరకూ వంద పడకల ఆసుపత్రి స్థాయికి పెంచలేకపోయారు. ప్రస్తుతం వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావస్తోంది. గత ఐదేళ్లుగా నత్తనడకగా నిర్మాణ పనులు జరిగాయి. ప్రస్తుతం పూర్తి కావస్తోంది. ఎన్నికల కోడ్‌తో ఇంకా ప్రారంభోత్సవం జరగలేదు. ఇక ఫర్నీచర్‌కు ఎంత సమయం పడుతుందోనని రోగులు ప్రశ్నిస్తున్నారు. దీంతో ప్రయివేట్ ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.

కలగానే తాగునీరు అందించే ప్రాజెక్టు

నియోజకవర్గంలో తాగునీటి సమస్యతో పాటు కాలుష్యం పేరుకుపోయింది. దీంతో ప్రజలు క్యాన్సర్ వంటి రోగాలతో సతమతమవుతున్నారు. విజ్జేశ్వరం నుంచి నేరుగా పైపులైన్ ద్వారా తాగునీరు అందించే ప్రాజెక్టు కలగా మిగిలింది. నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. కనీసం. ఎన్నికల ముందు మరమ్మతులు కూడా చేయలని పరిస్థితి నెలకొంది. విజ్జేశ్వరం నుంచి నరసాపురం వరకు పైపులైన్ నిర్మించి, గట్టు పటిష్టం చేస్తే ఇటు ప్రధాన రోడ్డు కూడా బాగు పడుతుంది. అయితే రోడ్డుపై అక్రమ ఇసుక, మట్టి తోలుకొని రూ.వందల కోట్లు సంపాదించే నేతలకు ప్రజల ప్రయోజనాలు కనిపించడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

నియోజకవర్గానికి 220 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ లేకపోవడంతో ప్రజలు విద్యుత్ కోతలు ఎదుర్కొంటున్నారు. కొంతేరు, శివదేవుని చిక్కాలలో ఇచ్చిన జగనన్న స్థలాలు సరైన పూడిక లేక కాలనీలు కలగా మిగిలాయి. దగ్గులూరులో మెడికల్ కాలేజీ నిర్మాణం నత్తనడకన సాగుతోంది. నియోజకవర్గంలో ఇసుక, మట్టి లభ్యత ఉన్నా సామాన్య ప్రజలకు అందని ద్రాక్ష వలె ఉన్నాయి. ఇక్కడ పరిశ్రమలు లేక, ఉన్నత విద్యాసంస్థలు లేక విద్యార్థులు ఇతర రాష్ట్రాలు, దేశాలకు వలస పోతున్నారు.

గత నాలుగున్నర సంవత్సరాలుగా మున్సిపల్ కౌన్సిల్ లేక ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. మున్సిపల్ అధికారులకు జవాబుదారీతనం లేక అవినీతి, అక్రమాలకు నిలయంగా మారింది. పట్టణంలో 7,400 టిడ్కో గృహాల నిర్మాణం ప్రారంభించారు. తొలుత 1856, మరో 705 గృహాలు మాత్రమే ఇప్పటివరకు లబ్ధిదారులకు ఇచ్చారు. మిగిలిన వారు ఇటు ఇళ్లలోకి వెళ్లలేక, అటు అద్దె, బ్యాంక్ రుణాలు చెల్లిస్తూ నానా అగచాట్లు పడుతున్నారు. టిడిపి, వైసిపి పోరు యుద్ధంలో లబ్ధిదారులు బాధితులయ్యారు.

ప్రభుత్వాలు మారినా పరిష్కారం కాని సమస్యలు

యలమంచిలి మండలంలో తాగు, సాగు నీటి సమస్య వేధిస్తోంది. ఎత్తిపోతల పథకం ఉన్నా రైతులకు ఉపయోగం లేకుండాపోయింది. పాలకొల్లు నియోజకవర్గ ప్రజలు తీవ్ర ట్రాఫిక్ సమస్యతో ఇక్కట్లు పడుతున్నారు. రోడ్ల విస్తరణ జరగక ఆక్రమణలు పెరిగి పోలీసులు సైతం ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. పట్టణంలో సిసి కెమెరాల పరిస్థితి మసక బారింది. విలీన గ్రామాల సమస్య పెండింగ్‌లోనే ఉంది. గ్రామాల మధ్య సమన్వయం చేసే నేతలు కరువయ్యారు. పట్టణంలోని డంపింగ్ యార్డ్ సమస్య తలనొప్పిగా మారింది. ఇది మున్సిపల్ అధికారులకు ఆదాయ వనరుగా ఉంది. పట్టణంలో మురుగు పోయేందుకు దమయపర్తి డ్రెయిన్ నిర్మాణం మొదలుపెట్టి దశాబ్దంన్నర అయినా ఇంకా పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీని నిర్మాణం పూర్తి కాకపోవడంతో వర్షం వస్తే రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. పట్టణంలోని మూడో ఫిల్టర్ బెడ్‌కు స్థల సేకరణ రెండు దశాబ్దాలుగా నెరవేరడం లేదు. పట్టణ శివారులో వందల ఎకరాల్లో లే అవుట్‌లు వెలిసినా మున్సిపాలిటీకి స్థలం దొరకకపోవడం నేతలు, అధికారుల చిత్తశుద్ధి ఏంటో అర్థం చేసుకోవచ్చని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ఎన్ని ఎన్నికలు వచ్చినా, ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ తలరాత మారడం లేదని సామాన్య, మధ్యతరగతి ప్రజలు నిరాశతో ఉన్నారు. నియోజకవర్గంలో 1,95,146 మంది ఓటర్లు ఉన్నారు. 95,826 మంది పురుషులు, 99,314 మంది మహిళలు ఉన్నారు.

అసంపూర్తిగా టిడ్కో గృహాలు

పట్టణంలో ట్రాఫిక్ సమస్య

పాలకొల్లులో హెడ్ వాటర్ వర్క్స్ వద్ద తాగునీటి కోసం గ్రామస్తులు ఇక్కట్లు

అజెండా, హామీలు లేవు

ఈసారి ఎన్నికలు సమీపిస్తున్నా ప్రధాన వైసిపి, టిడిపి, జనసేన, బిజెపిలు నియోజకవర్గంలో వచ్చే ఐదేళ్లలో చేసే పనుల గురించి, నెరవేర్చే హామీల గురించి ప్రస్తావన లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం ప్రత్యర్థులపై విమర్శలు చేస్తూ ఎన్నికల్లో ఓట్లు వేసి తమను గెలిపించాలనే కోరుతున్నారే తప్ప నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంలేదని నియోజకవర్గ ప్రజలు వాపోతున్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్

ప్రచారంలో సిపిఐ నాయకులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

పేదలు, కార్మికులు, కష్టజీవుల కోసం నిరంతరం పోరాడే సిపిఐ ఏలూరు ఎంఎల్ఎ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావును గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ కోరారు. స్థానిక వంగాయగూడెం సెంటర్, గొల్లాయిగూడెం, మరడాని రంగారావు కాలనీ, అరుంధతిపేట, గులాబీ తోటతో పాటు పలు ప్రాంతాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డేగా ప్రభాకర్ మాట్లాడుతూ సిపిఐ గెలుపు ఏలూరు నగర అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. గత ఎన్నికల సందర్భంగా మోడీ ఇచ్చిన వాగ్దానాలు అధికారం చేపట్టిన తర్వాత విస్మరించి ప్రజలకు తీరని ద్రోహం తలపెట్టారన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తుంటే రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్షాలు దానికి మద్దతు ఇవ్వడం దారుణమన్నారు. సిపిఐని ఈ ఎన్నికల్లో గెలిపించి చట్టసభల్లోకి పంపించాలని కోరారు. ఈ ప్రచారంలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేటి బేబి, అడ్డగర్ల లక్ష్మి ఇందిర, సిపిఎం నగర కార్యదర్శి పి.కిషోర్, నాయకులు ఇస్సాకు పాల్గొన్నారు.

రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్న జగన్

టిడిపి కూటమికి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకరరావు మద్దతు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

బలహీన తరగతులకు చెందిన ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన సిఎం జగన్ తిరిగి వారిపైనే దాడులు జరిగేలా రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు, టిడిపి ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌కుమార్‌యాదవ్, ఏలూరు ఎంఎల్ఎ అభ్యర్థి బడేటి చంటి అన్నారు. ఏలూరు శాంతినగర్‌లోని ఎంపీ అభ్యర్థి క్యాంపు కార్యాలయానికి శనివారం విచ్చేసిన కేశన శంకరరావ టిడిపి కూటమికి సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో శంకరరావు మాట్లాడుతూ సామాజిక న్యాయమంటూ గొప్పలు చెప్పుకుంటున్న జగన్ అన్ని రంగాల్లోనూ అదే విధానాలను కొనసాగించారా అని ప్రశ్నించారు. మాజీ ఎంఎల్ఎ, కీర్తిశేషులు బడేటి బుజ్జి తనకు అత్యంత ఆప్తులన్నారు. ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి పదవులు, ఎంపీ, ఎంఎల్ఎ సీట్లు సామాజిక న్యాయంలో భాగంగా పెద్ద సంఖ్యలో బిసిలకు కేటాయిస్తున్నామంటూ ఊదరగొట్టేస్తున్న సిఎం జగన్ రాష్ట్రంలో కీలక అధికారులందరినీ తన సామాజిక తరగతికి చెందిన వారినే ఎందుకు పెట్టుకున్నారని ప్రశ్నించారు. బిసిలను ఓటు బ్యాంకుగా మాత్రమే జగన్మోహన్ రెడ్డి చూస్తున్నారన్నారు. బడేటి చంటి మాట్లాడుతూ సిఎం జగన్ అవలంబిస్తున్న అణచివేత ధోరణికి చరమగీతం పాడి స్వేచ్ఛాయుత పాలన అందించడం టిడిపి కూటమికే సాధ్యమన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : టిడిపి ఏలూరు ఎంపీ అభ్యర్థి మహేష్


మాట్లాడుతున్న మహేష్‌కుమార్‌యాదవ్

చింతలపూడి : టిడిపికి కార్యకర్తలే బలమని, వారికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని టిడిపి ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌కుమార్‌యాదవ్ అన్నారు. మండలంలోని రాఘవాపురానికి చెందిన సాయి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఆయన శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి కుటుంబానికి, కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. సాయి పిల్లలను చదివించే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిసి మాజీ ఛైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, టిడిపి మండలాధ్యక్షులు మాట్టూరి వెంకట రామయ్య పాల్గొన్నారు.

ప్రజలకు తీరని అన్యాయం చేసిన బిజెపి

కాంగ్రెస్ నరసాపురం ఎంపీ అభ్యర్థి నాయుడు

ప్రచారంలో కాంగ్రెస్ ఎంపీ, ఎంఎల్ఎ అభ్యర్థులు

ప్రజాశక్తి - నరసాపురం

దేశంలో అన్ని తరగతుల ప్రజలకు బిజెపి తీరని అన్యాయం చేసిందని కాంగ్రెస్ నరసాపురం ఎంపీ అభ్యర్థి కెబిఆర్.నాయుడు అన్నారు. పట్టణంలో టైలర్ హైస్కూల్ వద్ద కాంగ్రెస్ నరసాపురం ఎంఎల్ఎ అభ్యర్థి కానూరి ఉదయ భాస్కర్‌కృష్ణ ప్రసాద్(బుజ్జి), సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచార రథంతో శనివారం రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షో పట్టణంలోని వైఎన్.కళాశాల రోడ్డు, వలంధర్ రేవు, స్టీమర్ రోడ్డు, మెయిన్ రోడ్, పాత బజార్, పీచుపాలెం మీదుగా లక్ష్మణేశ్వరం, ఎల్‌బి.చర్ల, పసలదీవి, తూర్పుతాళ్లు చేరుకుంది. ఈ సందర్భంగా కెబిఆర్ నాయుడు మాట్లాడుతూ ప్రతి రైతుకూ రూ.రెండు లక్షల రుణ మాఫీ చేస్తామన్నారు. ప్రతి పేద కుటుంబంలో ఒక మహిళకు ప్రతి నెలా రూ.8333, ప్రతి ఏడాది మహిళా మహాలక్ష్మి పథకం ద్వారా రూ.లక్ష అందిస్తామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బిజెపి హయాంలో అవినీతి పెచ్చుమీరిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కవురు పెద్దిరాజు, ముచ్చర్ల త్రిమూర్తులు, మామిడిశెట్టి రామాంజనేయులు, పొగాకు నారాయణరావు, పూర్ణ, పొన్నాడ రాము, జల్లి రామ్మోహన్‌రావు, యడ్ల చిట్టిబాబు, సిపిఐ నాయకులు నెక్కంటి సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు మోకా శ్రీను, మల్లిపూడి శ్రీను, సోడదాసి శ్రీధర్ పాల్గొన్నారు.

టిడిపి కూటమితోనే ప్రజా సమస్యలు పరిష్కారం

పలు గ్రామాల్లో రోషన్‌కుమార్ సతీమణి ప్రచారం


ప్రచారంలో రోషన్‌కుమార్, ఆయన సతీమణి విజయరోషన్

ప్రజాశక్తి - చింతలపూడి

టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని, టిడిపి ఏలూరు ఎంపీ అభ్యర్థి మహేష్‌కుమార్‌యాదవ్, చింతలపూడి ఎంఎల్ఎ అభ్యర్థి సొంగ రోషన్‌కుమార్‌లను గెలిపించాలని రోషన్‌కుమార్ సతీమణి విజయరోషన్ కోరారు. ఈ మేరకు ఆమె మండలంలోని ప్రగడవరం పంచాయతీ దీపచెరువు, గొల్లగూడెం, వెలగలంపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి కూటమి అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొమ్ము తిరుపతిరావు, మహాలక్ష్ముడు, మానేపల్లి రాజారావు, వెంకట్రావు పాల్గొన్నారు.

రోషన్‌కుమార్‌ను గెలిపించాలని ప్రచారం

జంగారెడ్డిగూడెం టౌన్ : రానున్న ఎన్నికల్లో టిడిపి చింతలపూడి ఎంఎల్ఎ అభ్యర్థి సొంగ రోషన్‌కుమాన్‌ను గెలిపించాలని కోరుతూ పట్టణంలోని 7, 8 వార్డుల్లో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి టిడిపి కూటమి మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలగారపు జ్యోతి, గుమ్మడి ప్రసాద్, కరటూరి రమాదేవి, తాతాజీ, చెరుకూరి శ్రీధర్, యాకోబు, షేక్ హసీనా, పాతూరి అంబేద్కర్, సాయి, నెట్ట రామ్‌కుమార్, తోట కృపవరం, అన్వర్ గోపీ పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో యధావిధిగా రక్తపరీక్షలు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం ఏరియా ఆసుపత్రిలో యధావిధిగా రక్తపరీక్షలు చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆర్.సుప్రియ తెలిపారు. రక్త పరీక్షలు చేసే కొన్నిరోజుల క్రితం నుంచి పని చేయడం లేదని, దీంతో రక్తపరీక్షలు చేయకపోవడంపై ఈ నెల ఒకటో తేదీన ప్రజాశక్తి ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ సుప్రయ స్పందించారు. శుక్రవారం నుంచి యధావిధిగా రక్తపరీశక్షలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

'ఇండియా వేదికతోనే దేశ, రాష్ట్ర భవిష్యత్తు'

ప్రజాశక్తి - కాళ్ల

దేశం, రాష్ట్రం భవిష్యత్తు కోసం ఇండియా వేదికను గెలిపించాలని కాంగ్రెస్ ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని ఏలూరుపాడు గ్రామంలో ఆయన శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తొమ్మిది హామీలను వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ఎన్నికల హామీలను అమలు చేస్తాం

కాంగ్రెస్ ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి రామారావు

ప్రజాశక్తి - తణుకు

ఇండియా వేదిక అధికారంలోకి రాగానే ఇచ్చిన ఎన్నికల హామీలను కచ్చితంగా అమలు చేసి చేరుతుందని కాంగ్రెస్ తణుకు ఎంఎల్ఎ అభ్యర్థి కడలి రామారావు అన్నారు. ఇరగవరం మండలం అర్జునుడుపాలెం, ఏలేటిపాడు, పీకేరు, అయినపర్రు, ఓగిడి, రాపాక, ఐతంపూడి, తణుకు మండలంలోని కొమరవరం, ఎరాయిచెరువు, మహాలక్ష్మి చెరువు గ్రామాల్లో సిపిఎం, సిపిఐ నాయకులతో కలిసి ఆయన శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ, ఇల్లు లేని వారికి రూ.ఐదు లక్షలతో ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. వృద్ధులకు, వితంతువులకు రూ.నాలుగు వేల పెన్షన్, వికలాంగులకు రూ.ఆరు వేల పెన్షన్ అమలు చేస్తామన్నారు. రైతులు పండించే పంటకు మద్దతు ధర 50 శాతం లాభంతో కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్, సిపిఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దిరిసిపో రామకృష్ణ, కె.సత్యనారాయణ, మల్లిపూడి లక్ష్మి, చుక్కాకుల వరలక్ష్మి పాల్గొన్నారు.

'ఇండియా వేదికతోనే అభివృద్ధి సాధ్యం'

ప్రజాశక్తి - మొగల్తూరు

ఇండియా వేదికతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ నరసాపురం ఎంపీ అభ్యర్థి బిఆర్‌కె.నాయుడు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎంఎల్ఎ అభ్యర్థి కానూరు బుజ్జితో కలిసి ఆయన శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ముత్యాలపల్లిలో సాధనాల చిన్ని అధ్యక్షతన నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తనను గెలిపిస్తే నరసాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధికి నమూనాగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం, సిపిఐ నాయకులు సుబ్బారావు, నాయకులు ఎం.రామకృష్ణారావు, సత్యనారాయణ, యడ్ల చిట్టిబాబు, దేవరపల్లి రాజేంద్ర బాబు, మోకా శ్రీనివాస్ పాల్గొన్నారు.

మూడోసారి గెలిపించండి : శివరామరాజు

ప్రజాశక్తి - కాళ్ల

మూడోసారి తనను గెలిపించచాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి వేటుకూరి వెంకట శివరామరాజు ఓటర్లను కోరారు. మండలంలోని ప్రాతళ్లమెరక, కలవపూడి, మోడి, మాలవానితిప్ప, బోస్ కాలనీ, ఆనందపురం, ఎల్ఎన్.పురం గ్రామాల్లో ఆయన శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే తన అజెండాగా ముందుకు వస్తున్నానన్నారు. ఈ ప్రచారంలో కలవపూడి సర్పంచి గేదల జాన్, వేగేశ్న బాలగణపతివర్మ, ముదుండి మణిబాబు, మంతెన శ్రీవెంకటరాజు, ముదుండి దుర్గరాజు, మంతెన శ్రీవెంకటరాజు పాల్గొన్నారు.

గ్రామాలాభివృద్ధికి కృషి చేస్తా : నోబుల్

కైకలూరు :ఇండియా వేదికతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ కైకలూరు ఎంఎల్ఎ అభ్యర్థి బొడ్డు నోబుల్ అన్నారు. మండలంలోని తామరకొల్లులో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నోబుల్ ఆధ్వర్యంలో పలు పార్టీలకు చెందిన 50 మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాన చెప్పారు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో ఉంటా : రఘురామ

ఉండి :ఎంఎల్ఎగా విజయం సాధించిన తర్వాత నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులోనే ఉంటానని టిడిపి ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. మండలంలోని చెరుకువాడ, అర్తమూరు గ్రామాల్లో పార్టీ మండలాధ్యక్షులు కరిమెరక నాగరాజు ఆధ్వర్యంలో ఆయన శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రఘురామకృష్ణంరాజుకు మద్దతుగా ఆయన కుమార్తె ఇందిరా ప్రియదర్శిని ఎన్ఆర్‌పి అగ్రహారం ప్రచారం చేశారు.

హోమ్ ఓటింగ్‌లో 53 ఓట్లు నమోదు : రిటర్నింగ్ అధికారి

ప్రజాశక్తి - ఉండి

రెండో రోజు ఉండి నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన హోమ్ ఓటింగ్‌లో 53 ఓట్లు నమోదైనట్లు ఉండి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సివి.ప్రవీణ్‌ఆదిత్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉండి, కాళ్ల, పాలకోడేరు మండలాల పరిధిలో హోమ్ ఓటింగ్ ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు. మొత్తం 53 ఓట్లు నమోదైనట్లు తెలిపారు.

గోనెసంచులు అందుబాటులో ఉంచాలి

ఉండి :ధాన్యం కొనుగోళ్లకు రైతు భరోసా కేంద్రాల్లో వరి రైతులకు గోనెసంచులు అందుబాటులో ఉంచాలని యండగండి వినియోగదారుల సంఘం కార్యదర్శి పివిఎస్.గోపాలకృష్ణంరాజు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యండగండి గ్రామంలో ధాన్యం కొనుగోళ్లకు ఏప్రిల్ 30వ తేదీ నుంచి గోనెసంచులు అందుబాటులో లేవని, రైతులు రైతు భరోసా కేంద్రాల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకుండా పోయిందని చెప్పారు. ప్రతి రైతు భరోసా కేంద్రం వద్ద త్వరితగతిన గోనె సంచులు అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.

స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా కోటరామచంద్రపురంలో పోలవరం నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎస్ఎ.రామన్, జిల్లా ఎన్నికల పోలీస్ పరిశీలకులు టి.శ్రీధర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భ ంగా సిబ్బందికి వారు పలు సూచనలు చేశారు. వీరితో పాటు పోలవరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఐటిడిఎ పిఒ ఎం.సూర్యతేజ ఉన్నారు.

వైఎన్ కళాశాలలో అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - నరసాపురం

స్థానిక వైఎన్ పీజీ సెమినార్ హాలులో కంప్యూటర్ సైన్సు విభాగం ఆధ్వర్యంలో బిజినెస్ ప్రాసెస్-మేనేజ్‌మెంట్ టూల్స్ అంశంపై శనివారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన వర్ట్యుస కన్సల్టెంట్ సర్వీసెస్ లిమిటెడ్, అసోసియేట్ డైరెక్టర్ టెక్నాలజీకి చెందిన రాట్నాల రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కంప్యూటర్ సైన్సు విద్యార్థులు సాఫ్ట్ వేర్ సంస్థల్లో ఉద్యోగం పొందాలంటే డిగ్రీ తరువాత కొత్త కోర్సుల్లో చేరడం ద్వారా విషయ పరిజ్ఞానం పెంపొందిం చుకుని, టాలెంట్‌ని మెరుగు పరుచుకుని, కెరీర్‌ను డెవలప్‌మెంట్ చేసుకోవచ్చన్నారు.

పలుచోట్ల ఉమాబాల ప్రచారం

ప్రజాశక్తి - అత్తిలి

రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరుతూ వైసిపి నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల మండలంలోలోని వరిఘెడు, ఎర్రనసీలిగుంట, గుమ్మంపాడు బల్లిపాడు, తిరుపతిపురం, ఉరదాళ్లపాలెం గ్రామాల్లో తణుకు ఎంఎల్ఎ అభ్యర్థి కారుమూరి నాగేశ్వరరావుతో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు.

'పోస్టల్' ఓటింగ్ ముప్పతిప్పలు..!

(మొదటి పేజీ నుంచి)

ఉన్నాయని చెప్పడం గమనార్హం. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విషయంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గణపవరం మండలం ఉంగుటూరు నియోజకవర్గంలో ఉంది. అయితే జిల్లా మాత్రం పశ్చిమగోదావరి జిల్లా. సొంత నియోజకవర్గమైన ఉంగుటూరులో ఓటు వేసేందుకు దాదాపు 300 మంది వెళ్లగా ఓటు లేదని చెప్పిన పరిస్థితి ఉంది. మీకు శిక్షణ ఇచ్చిన తాడేపల్లిగూడెంలో వేయాలని అధికారులు సూచించడంతో అంతా అక్కడకు వెళ్లారు. ఆ జిల్లాలో పోస్టల్ ఓటింగ్ శనివారం ప్రారంభించలేదు. దీంతో నానా యాతన పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాయంత్రం మూడు గంటల తర్వాత ఉంగుటూరు నియోజకవర్గంలో ఓటు వేయాలని తెలపడంతో అంతా మరోసారి వెళ్లాల్సిన పరిస్థితి రాగా మరికొంతమంది ఇక వెళ్లలేక ఉండిపోయారు. పశ్చిమగోదావరి జిల్లాలో 6, 7 తేదీల్లో పోస్టల్ ఓటింగ్‌కు ఏర్పాటు చేశారు. శనివారమే ఏవిధంగా ఉద్యోగులు పోస్టల్ ఓటు వేయాలో అధికారికంగా పశ్చిమ జిల్లా కలెక్టర్ ప్రకటన విడుదల చేశారు. ఏలూరులో మాత్రం ఆ విధంగా చేయకపోవడం వల్లే ఉద్యోగులు ఇబ్బందులు పడాల్సి వచ్చిందనే విమర్శలు విన్పిస్తున్నాయి. పలుచోట్ల పోస్టల్ ఓటు కోసం ఉద్యోగులు అధికారులతో గొడవ పడాల్సిన పరిస్థితులు సైతం ఏర్పడ్డాయి. రెండో రోజు ఆదివారం నాడైనా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సక్రమంగా జరిగేలా చూస్తారో లేదో వేచిచూడాలి.

'నీట్'కు సర్వం సిద్ధం

(మొదటి పేజీ నుంచి)

విద్యార్థులను పరీక్ష హాల్లోకి అనుమతిస్తారని, 1:30 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులను అనుమతించేది లేదని తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్‌తో పాటు రెండు ఫొటోలు, పారదర్శకంగా ఉండే మంచినీళ్ల సీసా మాత్రమే తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఆభరణాలూ ధరించకూడదని, సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచీలు, స్మార్ట్ వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకు రాకూడదని తెలిపారు. విద్యార్థులు వీలైనంత త్వరగా పరీక్షా కేంద్రాలకు చేరుకుని ఎటువంటి కంగారూ లేకుండా పరీక్ష రాయాలని సూచించారు.

ఎన్నికల సిబ్బంది అందరికీ పోస్టల్ బ్యాలెట్

(మొదటి పేజీ నుంచి)

శిక్షణ, పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పిస్తున్నామన్నారు. 4వ తేదీన శిక్షణ ఉన్నవారికి 5వ తేదీన పోస్టల్ బ్యాలెట్, 5వ తేదీన శిక్షణ ఉన్నవారికి 4వ తేదీన పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ, కేంద్రంలో సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట ఏలూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం.ముక్కంటి, ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.వెంకటకృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

FORMAT –C1

(For Candidate to publish in newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES:

(As per the Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate : **UNDURTHI PRASANNA KUMAR**
Name of political party : **Independent Candidate**
Name of Election : **GENERAL ELECTION 2024**
*Name Constituency : **09 - NARASPURAM**

I, **UNDURTHI PRASANNA KUMAR,** a candidate for the Above mentioned election, declare for public information the Following Details about my criminal Antecedents.

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	II Additional Judicial 1st Class Magistrate at Tanuku of W.G.Dt.	Crime No. 35/2012 of Tanuku Town P.S.	Acquitted	Under Sections 447, 427, 506 (2), 323 and 324 r/w Sec. 149 of I.P.C.
2	Tanuku Town P.S.	Crima No. 127/2023	U/I	Sections 143, 147, 323, 324, 452, 506 (2) and Sec-153-a r/w Sec. 149 of I.P.C.

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl. No	Name of Court & date (s) of Order (s)	DESCRIPTION OF OFFENCE(S) & PUNISHMENT IMPOSED	MAXIMUM PUNISHMENT IMPOSED
1.	NIL	NIL	Not Applicable

అంజన్ మృతి తీరని లోటు

రైతు నేత ఆకుల హరేరామ్

ప్రజాశక్తి - పెనుమంట్ర

ప్రఖ్యాత రైతునేత, సిపిఐ జాతీయ కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ మృతి దేశంలోని రైతు లోకానికి తీరని లోటు అని రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరేరామ్ అన్నారు. వారి ఆకస్మిక మరణం పట్ల రైతు సంఘ జిల్లా అధ్యక్షులు కూసంపూడి సుబ్బరాజు, సిఐటియు పెనుమంట్ర మండల కార్యదర్శి కోడె శ్రీనివాస ప్రసాద్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీకి, రైతులకు వారు అందించిన సేవలు గురించి కొనియాడారు.

విలేకరి మృతికి సంతాపం

ప్రజాశక్తి - పెనుమంట్ర

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం ప్రజాశక్తి సీనియర్ విలేకరి పల్లి సుబ్బరాజు ఆకస్మిక మృతి పట్ల ఆచంట అసెంబ్లీ పరిధిలోని పలువురు విలేకరులు సంతాపం తెలిపారు. అనంతరం ప్రకాశం జిల్లా కనిగిరి మండలం లింగారెడ్డిపల్లికి చెందిన ప్రజాశక్తి సబ్ ఎడిటర్ మాధవయ్య తల్లి లక్ష్మమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు.

లయన్స్ ఆధ్వర్యాన పలు సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి - మొగల్తూరు

లయన్స్ క్లబ్ సభ్యులు సేవా కార్యక్రమాలు చేయటానికి ముందుండాలని ఆ క్లబ్ గవర్నర్ గట్టెం మాణిక్యాలరావు సూచించారు. మొగల్తూరులోని కీర్తిశేషులు లైన్ రాయుడు లక్ష్మణుడు జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలను క్లబ్ సభ్యులు నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసేందుకు సిమెంట్ బెంచిలను గవర్నర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మొగల్తూరు శాఖ పేరు తెలపగానే ముందుగా గుర్తుకొచ్చేది రాయుడు లక్ష్మణరావు పేరేనని, ఆయన లేకపోవడం క్లబ్బుకు తీరని లోటని మాణిక్యాలరావు అన్నారు. ముందుగా రాయుడు లక్ష్మణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలను అందించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు గవర్నర్ మాణిక్యాలరావు ఆధ్వర్యంలో క్లబ్‌లో చేరారు. ఆయా కార్యక్రమాలను మొగల్తూరు శాఖ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జోనల్ ఛైర్‌పర్సన్ రోజా రమణి, ఆర్‌సి.ఫణీంద్రుడు, సభ్యులు పాపారావునాయుడు ఉన్నారు.

'జగన్ శవ రాజకీయాలు మానుకోవాలి'

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

రాష్ట్రాన్ని అన్ని రకాలుగా విచ్ఛిన్నం చేసిన జగన్ శవ రాజకీయాలు ఇప్పటికైనా మానుకోవాలని జనసేన ఎంఎల్ఎ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ హెచ్చరించారు. తాడేపల్లిగూడెం మండలం మాధవరంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీలతో కలిసి శనివారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు నెలలుగా రాజకీయ లబ్ధి కోసం జగన్ వృద్ధుల ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారని, ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనలను పక్కదారి పట్టించి, తన మాట వినే అధికారులతో పింఛన్ల పంపిణీలో జాప్యం చేస్తూ వృద్ధుల ప్రాణాలు తీస్తున్నారన్నారు. ఈ వ్యవహారాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని, మే 13న జగన్‌కు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఎంఎల్ఎ అభ్యర్థిగా ఉన్న తనకు గ్లాసు గుర్తుకు, ఎంపీ అభ్యర్థిగా ఉన్న శ్రీనివాస్ వర్మకు కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ గ్రామానికి ఏమి ఇచ్చినా రుణం తీర్చుకోలేమని, దేశ రక్షణలో పునీతులైన ప్రజలకు సేవ చేసేందుకు తమకు అవకాశం ఇవ్వాలని బొలిశెట్టి కోరారు.

5న భారీ అన్న సమారాధన

ప్రజాశక్తి - పాలకొల్లు

పంచారామ క్షేత్రాల్లో ప్రముఖ పుణ్యక్షేత్రం పాలకొల్లు శ్రీక్షీరా రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాల ముగింపు సందర్భంగా ఈనెల 5వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు అఖండ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. యాత్రికులు ఈ సమారాధనలో పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించాలని ఇఒ యాళ్ల సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానంలో పెద్ద ఎత్తున చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

టిడిపి నరసాపురం ఎంఎల్ఎ అభ్యర్థి రఘురామకృష్ణంరాజు

ప్రజాశక్తి - కాళ్ళ

ఉండి ఎంఎల్ఎగా తనకు అవకాశం కల్పిస్తే అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని టిడిపి ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి కనుమూరు రఘురామకృష్ణంరాజు అన్నారు. కాళ్ళ మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. అనంతరం కలవపూడి గ్రామంలో పలు గ్రామాల ముఖ్య నాయకులు, సర్పంచిలతో విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. కలవపూడి, మోడీ, ఎస్‌సి బోసు కాలనీ, వావిలాలపాడు గ్రామ ప్రజలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు పాల్గొన్నారు.

భీమవరం రూరల్: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే భూ హక్కు చట్టం కింద ప్రజలందరి ఆస్తులను తాకట్టు పెడుతుందని టిడిపి ఉండి నియోజకవర్గ అభ్యర్థి రఘురామకృష్ణం రాజు తెలిపారు. ముత్తూట్ ఫైనాన్స్ యాజమాన్యం తరహాలోనే జగన్మోహన్ రెడ్డి కూడా ప్రజలందరి ఆస్తులను తాకట్టు పెట్టడానికి పథక రచన చేశారన్నారు. శనివారం రచ్చబండ కార్యక్రమంలో భాగంగా సినీ నటుడు పృథ్వీతో కలిసి రఘురామకృష్ణం రాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. భూ హక్కు చట్టం అమలు అనంతరం ప్రజల ఆస్తుల ఒరిజినల్ టైటిల్ పత్రాలు ప్రభుత్వం వద్దే ఉంటాయని ఆయన గుర్తు చేశారు. వైసిపిని ఓడించాలని తెలిపారు.

'మేనిఫెస్టో అమలు జగన్‌తోనే సాధ్యం'

ప్రజాశక్తి - ఉండి

ప్రకటించిన మేనిఫెస్టోను పూర్తిస్థాయిలో అమలు చేయగలిగే దమ్మున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఉండి మండల ఎన్నికల పరిశీలకులు పాతపాటి యుగంధర్ వర్మ అన్నారు. శనివారం ఉండి వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యుగంధర్ వర్మ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రతి పార్టీ మేనిఫెస్టోను ప్రకటిస్తుందని, కానీ ఎన్నికల తర్వాత ఆ మేనిఫెస్టోను నిర్లక్ష్యం చేయడం అన్ని పార్టీలకు అలవాటేనని, ప్రకటించిన మేనిఫెస్టోను అమలు చేయగలిగిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందితేనే ఓటర్లు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని వారు కోరారు.

'టైగర్ ఆఫ్ మైసూర్' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

టిప్పు సుల్తాన్ గొప్ప స్వాతంత్ర సమరయోధుడని, దేశాన్ని బ్రిటిష్ వారి ఆక్రమణను ఆయన ఎన్నడూ సహించేవారు కారని ముస్లిం జెఎసి కన్వీనర్ ముహమ్మద్ సిద్దీఖ్ అన్నారు. మైసూర్ పులి, మైసూర్ పాలకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, టిప్పు సుల్తాన్ 225వ వర్ధంతి పురస్కరించుకొని ప్రముఖ చరిత్రకారుడు సయ్యద్ నసీర్ అహ్మద్ రచించినటువంటి 'టైగర్ ఆఫ్ మైసూర్ - టిప్పు సుల్తాన్' ఆంగ్ల పుస్తకాన్ని ముస్లిం కమ్యూనిటీ హాల్లో శనివారం ముస్లిమ్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పుస్తక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిద్దీఖ్ మాట్లాడుతూ ఆయన 15వ ఏటలోనే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో పాల్గొనడం జరిగిందని, 17వ ఏట నుంచే సైనిక బాధ్యతలను చేపట్టడం జరిగిందని, బ్రిటిష్ వారితో అనేక యుద్ధాలు చేయడం జరిగిందని, చివరకు బ్రిటిష్ వారితో పోరాడుతూనే మే 4వ తేదీన ఆయన అమరుడయ్యారని అన్నారు. దేశం కోసం ప్రాణాలు సైతం త్యాగం చేశారని తెలిపారు. భారతదేశ చరిత్రలో రాకెట్‌ను ఆవిష్కరించి, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉపయోగించిన ఘనత టిప్పు సుల్తాన్‌కే దక్కుతుందని, ఆయన వద్ద మైసోరియన్ క్షిపణి సైనిక దళం కూడా ప్రత్యేకంగా ఉండేదని, ఇది దేశానికే గర్వకారణమని అన్నారు. ఆయన పాలన కూడా చాలా న్యాయవంతంగా, పారదర్శకంగా ఉండేదని, ప్రజలందరూ సంక్షేమంగా ఉండేవారని అన్నారు. ఆయన జీవితం, పోరాటం, దేశం కోసం ప్రాణ త్యాగం అనేవి నేటి యువతకు, భారతీయులందరికి ఆదర్శం అని తెలిపారు. అయితే చాలా మందికి ఆయన నిజమైన చరిత్ర తెలియదన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పుస్తకాన్ని తప్పక చదవాలని కోరారు. ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఫర్హాన్, ఉపాధ్యక్షులు ఎంఎం.పాషా, ఎస్ఐఒ పట్టణ అధ్యక్షుడు ఎండి ఆమీన్, వెల్ఫేర్ పార్టీ జిల్లా ఆర్గనైజర్ అడ్వకేట్ మునవర్ పాల్గొన్నారు.

అగ్నికుల క్షత్రియుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - కలిదిండి

అగ్నికుల క్షత్రియ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కైకలూరు నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ అన్నారు. స్థానిక కళ్యాణి ఫంక్షన్ హాల్‌లో టిడిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కైకలూరు నియోజకవర్గ స్థాయి అగ్నికుల క్షత్రియుల ఆత్మీయ సమావేశం జరిగింది. టిడిపి హయాంలోనే ఆదరణ పథకం ద్వారా వలలు, పడవలు అందాయని అగ్నికుల క్షత్రియ రాష్ట్ర సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. నాయకులు వీరమల్లు నరసింహారావు, పోకల జోగిరాజు, సిఎల్ వెంకట్రావు, సంఘాని గంగాధరరావు, నాగిడి వీరబ్రహ్మం, తిరుమాని శశిదేవి, కొల్లాటి మార్రాజు, ఒడుగు గోపాలం, నడకుదిటి గణపతి పాల్గొన్నారు.

పందేలకు కాలు దువ్వుతున్న పందెం రాయుళ్ళు

పెనుమంట్ర: ప్రస్తుతం ఐపిఎల్ క్రికెట్ బెట్టింగులు జోరుమీద సాగుతుండగా, అగ్నికి గాలి తోడైనట్లు ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బెట్టింగులు ఊపుమీద ఉన్నాయని పలువురు చెప్పుకుంటున్నారు. గోదావరి జిల్లాల ప్రాంతం అంటేనే విలాసాలకు, దర్జా దర్పాలకు తిరుగులేనిదని అందరూ అనుకొనేది. ఇక్కడ అనేక పందేలు విచ్చలవిడిగా జరుగుతుంటాయి. సంక్రాంతి సంబరాల్లో భాగంగా పోలీస్, రెవెన్యూ వారి అనుమతితో బాహాటంగా, ఒకవేళ వారి అనుమతులు లేకుంటే చాటుమాటుగా ఈ ప్రాంతంలో కోడి పందేలు జరుగుతుంటాయన్నది అందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఎన్నికల ఫలితాలపై, ఇంకా పోలింగే జరగకుండా రూ.లక్షలు, కోట్ల మేర బెట్టింగులు చాపకింద నీరులా సాగిపోతున్నాయి. లక్షకు లక్ష, కోటికి కోటి ఇచ్చే బెట్టింగులతో పాటు, ఒకటికి నాలుగు, ఆరు, పది రెట్లు ఎక్కువగా ఇచ్చే కోసు పందాలు సైతం జరుగుతుండం విశేషం. ఇవి ఆయా పార్టీల అభ్యర్థులకు వచ్చే మెజారిటీ ఓట్లు, సీట్లు పైనే కాక పోలింగ్ సరళి, పోలింగ్ శాతంపైన కూడా జరుగుతుండడం కొసమెరుపు.

Format C-1

Declaration about criminal cases (As per the Judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **Bommidi Narayana Nayakar**

Name of political party : **Janasena**

Name of Election : **Legislative Assembly General, A.P., May 2024**

Name of Constituency : **58 Narsapuram**

I **Bommidi Narayana Nayakar,** a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

S.No	Name of the court	Case No. and Date	Status of case(s)	Sections of the Act concerned and brief description.
1.	Additional judicial magistrate of first class at Narasapur	CC No. 130/2022	No charges have been framed	Case filed during the dharna at main road before Narasapuram Town police station U/s 143 , 147 ,149 , 186, 188 , 341 , 353 , IPC 32- PA - 1861
2.	Special Judicial second-Class Magistrate court, Narasapuram	PT vide STC No. 799/2022	No charges have been framed	Case filed for Blocking rode near Govt Hospital and Raising voice against Govt Doctor in relation to death of Late smt. Karadi Kanakadurga. U/s 341, 143 , R/w – 149 IPC
3.	Additional judicial magistrate of first class at Narasapur	SR No. 9962/2022	No charges have been framed	Case filed during the protest and Darna done at Ambedkar centre at Narasapuram for non-allocation of district Head Quarters to Narasapuram. U/s 341 , 188 , 143 , R/w – 149 IPC
4.	CC No. awaited from Hon'ble court	FIR 322/2022 Bhimavaram II Town PS	No charges have been framed	Case filed with respect to mentioned sections for unlawful assembly. U/s 143, 188 , 290 , 341 r/w – 149 IPC
5.	Judicial magistrate of first class Bhimavaram	CC No. 163/2023	No charges have been framed	Case filed with respect to wrongful restraint. U/s 341, 188, 290, 143 R/w 34 IPC
6.	CC No. awaited from Hon'ble court	FIR 323/2022 Bhimavaram II Town PS	No charges have been framed	Case filed with respect to mentioned sections for unlawful assembly. U/s 143, 188 , 290 , 341 r/w – 149 IPC

(B) Details about cases of conviction for criminal offences

Sl.no.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1.	Not Applicable	Not Applicable	Not Applicable
2.	Not Applicable	Not Applicable	Not Applicable

Published by contesting candidate of 58 Narasapuram on behalf of Janasena Party, **Bommidi Narayana Nayakar**

పశ్చిమలో రేపటి నుంచి పోస్టల్ ఓటింగ్

వినియోగించుకోనున్న 15,477 మంది ఉద్యోగులు

ఆరు ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు

పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు రాజకీయ పార్టీలు ఎర

ఓటుకు రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకూ పంపిణీ

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో సోమవారం నుంచి ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నెల 6, 7 తేదీల్లో రెండు రోజులపాటు ఈ ప్రక్రియ సాగనుంది. జిల్లాలో ఉద్యోగ ఉపాధ్యాయులతోపాటు వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు 15,477 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. దీనికి జిల్లాలో ఆరు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే పోస్టల్ బ్యాలెట్ ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు రాజకీయ పార్టీలు ఇప్పటికే డబ్బు పంపిణీకి తెర తీశాయి. ఒక్కో ఓటుకు రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు పంపిణీ చేసినట్లు తెలిసింది.

హోమ్ ఓటింగ్ ప్రక్రియ ఆదివారంతో ముగియనుంది. వెనువెంటనే 6, 7 తేదీల్లో ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం కానుంది. జిల్లావ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఉదాహరణకు ఇదే జిల్లాలో ఓటు కలిగి ఉండి, భీమవరంలో ఓటరుగా ఉండి నర్సాపురంలో పని చేస్తున్న ఉద్యోగి భీమవరంలోనే తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుంది. ఇతర జిల్లాలో ఓటు ఉన్న వారు ప్రస్తుతం జిల్లాలోని ఏ నియోజకవర్గంలో పని చేస్తున్నారో ఆ నియోజకవర్గం ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపట్టారు. 6, 7 తేదీల్లో ఓటును వినియోగించుకోలేని వారు 7వ తేదీ తర్వాత కూడా ఆయా రిటర్నింగ్ అధికారి కార్యాలయాలకు వచ్చి పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేలా వెసులుబాటును కల్పించారు. ఆచంట, పాలకొల్లు, నరసాపురం, భీమవరం, ఉండి, తాడేపల్లిగూడెం, తణుకుల్లో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేశారు.

రేపు బుట్టాయగూడెంలో సభ

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

ఈ నెల 6వ తేదీన కెఆర్‌పురం ఐటిడిఎ వద్ద ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికలలో ఇండియా బ్లాక్ అభ్యర్థులు అభ్యర్థులందరినీ ఓడించాలని పిలుపునిచ్చారు. 6న బుట్టాయిగూడెంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జీలుగుమల్లి మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, నేతలు తామా ముత్యాలమ్మ, ఉడతా వెంకటేశ్వరరావు, రాజమండ్రి దానియేలు పాల్గొన్నారు.

ఘనంగా దాసరి జయంతి

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు పేరును తన కీర్తి ప్రతిష్టలతో ప్రపంచపటంలో స్థానం కల్పించిన దాసరి నారాయణరావును యువత ఆదర్శంగా తీసుకోవాలని రోటరీ క్లబ్ అధ్యక్షులు పెనుమాక రామ్మోహన్ చెప్పారు. డాక్టర్ దాసరి నారాయణరావు 77వ జయంతి సందర్భంగా పాలకొల్లులో ఆయన కాంస్య విగ్రహం వద్ద పలువురు కళాకారులు ఘనంగా నివాళులర్పించారు. కళాకారులు వంగా నరసింహారావు, కత్తుల రామ్మోహన్, మానాపురం సత్యనారాయణలకు 'దాసరి ప్రతిభా పురస్కారాలు' రావడం సంతోషంగా ఉందని చెప్పారు. శ్రీకృష్ణ దేవరాయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యర్రంశెట్టి వెంకటరత్నం, నటీనట సంక్షేమ సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గుడాల హరిబాబు మాట్లాడుతూ తెలుగు సినిమా రంగంలో యుగకర్తగా భాసిల్లిన డాక్టర్ దాసరి పాలకొల్లువాసి కావడం మనందరికీ గర్వకారణమన్నారు. పాలకొల్లులో మహిళా డిగ్రీ కాలేజీ, కాలువ వంతెన, ఇంకా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారని, అందుకే పుర ప్రముఖులు కాంస్య విగ్రహం ఏర్పాటు చేశారని చెప్పారు. కార్యక్రమంలో పి.రవికుమార్, ఇనుకొండ శేషాద్రి, గంధం ఏసుపాదం పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ పరేషాన్

ఫారం-12 ఇచ్చినా కానరాని పేర్లు

నిరాశతో వెనుదిరిగిన ఉద్యోగులు

ఓపక్క ఎండ వేడిమి.. మరోపక్క అధికారుల తీరుతో సిబ్బంది సతమతం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్, సిటీ

ఏలూరులో పని చేస్తున్న ఒక ఉద్యోగికి ఎన్నికల విధులు కేటాయించడంతో దెందులూరులో శిక్షణ ఇచ్చారు. ఎన్నికల విధులు కైకలూరులో వేశారు. పని చేసేది ఏలూరులోనే కాబట్టి ఆయన ఫారం-12ను ఏలూరు తహశీల్దార్ కార్యాలయంలో అందించారు. ఇప్పుడు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకుందామని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం ఫెసిలిటేషన్ సెంటర్‌కు వస్తే అక్కడ ఓటు లేదని అంటున్నారు. దాంతో చేసేదేమీ లేక ఆయన వెనుదిరిగారు.

విద్యాశాఖ ఉద్యోగి ఏలూరులో పని చేస్తున్నారు. ఓటు చింతలపూడిలో ఉంది. పని చేసే ప్రదేశం ఏలూరు కాబట్టి ఫారం-12 ఏలూరులోనే రెండుసార్లు అధికారులకు అందించారు. అయితే ఇప్పుడు ఆయన ఓటు కనిపించలేదు. దీంతో ఆయన అధికారులను ప్రశ్నిస్తే కొద్దిసేపు ఆగమని చెప్పడంతో అక్కడే నిలబడి ఎదురుచూస్తున్నారు.

ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన అప్పర్ ప్రైమర్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న మహిళా ఉద్యోగి ఏలూరులోనే ఫారం-12 అందించారు. ఓటు వేద్దామని శనివారం ఫెసిలిటేషన్ సెంటర్‌కు వస్తే ఆమె ఓటు కన్పించ లేదు. దాంతో ఆమె అధికారులకు ఫిర్యాదు చేయగా కొద్దిసేపు వేచి ఉండాలని చెప్పారు. దాంతో ఎలాగైనా ఓటు వేయాలని ఆశతో ఆమె అక్కడే వేచిచూస్తున్నారు.

ఇదీ ఏలూరు కోటదిబ్బ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లో శనివారం సాయంత్రం పరిస్థితి. ఇక్కడ శనివారం ఉదయం నుంచి గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. తాము ఫారం-12 ఇచ్చామని, అయినా తమ పేరు జాబితాలో కన్పించడం లేదని అనేకమంది ఉద్యోగులు అధికారులకు ఫిర్యాదు చేసినా సరైన సమాధానం లేకపోవడంతో నిరాశతో వెనుదిరిగిన పరిస్థితి నెలకొంది. ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులు ఫారం-12 అందజేసినప్పటికీ ఎందుకు వారి ఓట్లు కనిపించడం లేదనేది ప్రశ్నార్థకంగా మారింది. అధికారులు మాత్రం ఏలూరు నియోజకవర్గ పరిధిలో పని చేస్తూ ఈ నియోజకవర్గ పరిధిలో ఓటు ఉంటేనే ఫారం-12 ఇచ్చి ఉంటే పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ఏలూరు జిల్లాలోని మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో పని చేస్తూ ఏలూరు నియోజకవర్గంలో ఓటు ఉన్నప్పటికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి కుదరదని, ఏ నియోజకవర్గంలో పని చేస్తే ఆ నియోజకవర్గంలోనే ఓటు వేయాలని, రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో ఓటు ఉండి ఇక్కడ పని చేస్తే మాత్రం ఓటు ఇస్తామని చెబుతున్నారు. ఉద్యోగులు మాత్రం తాము పనిచేసేది ఇతర నియోజకవర్గాల్లో అయినప్పటికీ ఓటు ఏలూరులోనే ఉన్నందున ఫారం-12 ఏలూరులోనే ఇచ్చామని, ఇచ్చినప్పుడే తమకు ఈ విషయం తెలియజేసి ఉంటే తాము పని చేసే మండలాల్లోనే ఫారం-12 ఇచ్చి ఉండేవాళ్లమని చెబుతున్నారు. దీనిపై ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ముక్కంటి మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గ పరిధిలో పని చేస్తూ ఇక్కడే ఓటు ఉంటే సాయంత్రం వరకు వేచి చూడాలని, అవసరమైతే అయితే ఫారం-12 ఇక్కడే ఇచ్చి పూర్తి చేయించి, ఓటు కల్పిస్తామని తెలిపారు. ఇతర ప్రాంతాల్లో పని చేస్తూ ఇక్కడ ఓటు ఉన్నా ఇవ్వడం కుదరదని స్పష్టం చేశారు.

ఉంగుటూరు: సార్వత్రిక ఎన్నికల పోలింగులో తొలి ఘట్టమైన హోమ్ ఓటింగ్ శుక్రవారం జరగ్గా రెండో ఘట్టమైన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ శనివారం గందరగోళం నడుమ ఉంగుటూరు మండలం నారాయణపురంలోని ఫెసిటిటీ సెంటరులో ప్రారంభమైంది. ఇతర జిల్లా, నియోజకవర్గంలో నివాసం ఉంటూ ఉంగుటూరు నియోజకవర్గంలో ఫారం-12 ఇచ్చిన వారికి ఓటు ఇక్కడ కన్పించకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం 9 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాల్సి ఉండగా ఆలస్యంగా ప్రారంభమైందని పలువురు ఉపాధ్యాయ ఓటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో ఓటరు తమ ఓటు వినియోగానికి 15 నుంచి 20 నిమిషాలుపైనే సమయం పట్టడంతో క్యూలైన్లలో తోపులాట చోటుచేసుకుంది. రిటర్నింగ్ అధికారి ఖాజావలీ ఓటర్లకు సీరియల్ నంబరు రాసిన టోకెన్‌లు ఇచ్చి వారిని పందిట్లో కూర్చోబెట్టి టోకెన్ ఆధారంగా ఓట్లు వేయించారు.

ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం: జనసేన

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని జనసేన పోల్ మేనేజ్‌మెంట్ ఇన్‌ఛార్జి పొత్తూరి కృష్ణంరాజు తెలిపారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మధ్య సమన్వయం కొరవడిందన్నారు. ఉద్యోగులను ఇబ్బంది పెట్టే ఉద్దేశం కన్పించిందన్నారు.

ఏలూరులోని ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఉద్యోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

కైకలూరు: ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను ప్రశాంతంగా వినియోగించుకున్నారు. శనివారం స్థానిక తాలూకాఫీస్ సెంటర్‌లోని పాత ఎంఆర్‌ఒ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి ఓటింగ్ ప్రారంభమైంది.

చింతలపూడి: స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో గందరగోళం నెలకొంది. సగం మంది నియోజకవర్గ ఉద్యోగులకు ఇక్కడ ఓటు లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఫారం-12 ఎక్కడిచ్చారో అక్కడే ఓటు వేయాలనడంపై ఉద్యోగులు అభ్యంతరం తెలపగా ఎన్నికల అధికారి నిబంధనలు వివరించి వారిని శాంతింపజేశారు.

బుట్టాయగూడెం: స్థానిక కెఆర్‌పురం ఐటిడిఎలో శనివారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ గందరగోళం ఏర్పడింది. ఫారం-12 ఎక్కడ ఇచ్చారో అక్కడే ఓటు హక్కు వినియోగించుకోవాలనే నిబంధనతో సిబ్బంది కంగు తిన్నారు. శనివారం పోలవరం నియోజకవర్గం నుండి 967 మంది అధికారులు, వివిధ నియోజకవర్గాలు, జిల్లాల నుండి 25 మంది అధికారులు మొత్తం 1172 మంది అధికారులు ఐటిడిఎలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు.

ఏలూరు టౌన్: దెందులూరు నియోజకవర్గ ఉద్యోగులు ప్రశాంతంగా తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ స్థానికులై ఉండి వేరేచోట పని చేస్తున్న వారు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆయా నియోజకవర్గాల నుంచి బ్యాలెట్లు రాలేదని ఓట్లు వేయడానికి అవకాశం కల్పించకపోవడంతో ఉద్యోగులు తికమక పడ్డారు. క్యూలో గంటలు తరబడి వేచి ఉన్న ఉద్యోగులు ఓటింగ్ వేసే వద్దకు చేరుకునే సరికి మీ బ్యాలెట్లు రాలేదని చెప్పడంపై అసహనం వ్యక్తం చేశారు. రిటర్నింగ్ అధికారి లావణ్య వేణి సైతం ఉద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోయారు. అదనపు కౌంటర్ ఏర్పాటు చేసే సమయంలోనూ ఒక పార్టీ నాయకులే బాక్సులు, టేబుల్స్ ఏర్పాటు చేయడం కన్పించింది. ఫెసిలిటేషన్ సెంటర్‌కు వైసిపి అభ్యర్థి కొఠారు అబ్బయ్య చౌదరి, టిడిపి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ వచ్చారు.

దేవుళ్లా.. భిచ్ఛగాళ్లా..!

రెండు జిల్లాల్లో అధినేతల పర్యటనల హోరు

తూటాల్లా పేలుతున్న నేతల మాటలు

ఎన్నికల ప్రచారానికి మరో వారం రోజులే గడువు ఉంది. దీంతో ఆయా పార్టీల అధినేతలు జిల్లాల్లో జోరుగా పర్యటిస్తూ ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. వైసిపి అధినేత జగన్ తమ పాలనాకాలంలో చేసిన పనులు చెబుతుండగా, చంద్రబాబు, పవన్ మాత్రం సమస్యల పరిష్కారానికే ఆయా సీట్లలో బరిలోకి దిగామంటూ.. ఆపై ఆయా సమస్యల పరిష్కారానికి ప్రజలే చేయూత అందించాలంటూ తమ విధానాలు చెప్పకనే చెబుతున్నారు. మొత్తం ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరిన వేళ నేతల మాటలు తూటాల్లా పేలుతున్నాయి.

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరింది. ఈ వారం రోజుల్లోనే రెండు జిల్లాల్లో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ నాలుగు సభల్లో, టిడిపి అధినేత చంద్రబాబు రెండు సభల్లో, వైసిపి అధినేత జగన్ రెండు సభల్లో, పిసిసి అధ్యక్షురాలు షర్మిల ఒక సభలోనూ పాల్గొన్నారు. దీన్నిబట్టి ప్రధాన పార్టీలు జిల్లాపై ఏస్థాయిలో కేంద్రీకరించాయో అర్థమవుతోంది. ఆయా పార్టీల అధినేతల నుంచి అభ్యర్థుల వరకూ అంతా తమ ప్రచారంలో పథకాలు, విమర్శలు, ప్రతి విమర్శలకే పరిమితమవుతున్నారు తప్ప స్థానిక సమస్యలపైగాని, ప్రధాన సమస్యల పరిష్కారంపైగాని నోరు మెదపడం లేదు. సిఎం జగన్ ఏలూరు, నరసాపురం సభల్లోనూ ఐదేళ్లలో చేపట్టిన పథకాలు, చేసిన పనుల గురించి వల్లె వేయడం తప్ప ఏలూరులో అంతుచిక్కని వ్యాధి పునరావృతం కాకుండా ఏం చేస్తారో.. ఇతర అంశాలపై స్పందించలేదు. అలాగే నరసాపురంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణం, వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం, లేసు అల్లికలు తదితర అంశాల గురించి నోరు మెదపలేదు. ఇక చంద్రబాబు సైతం దెందులూరు, నూజివీడు సభల్లో పాల్గొని మాట్లాడినా వైసిపి ఎంఎల్‌ఎలు, ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం, సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించడం తప్ప ప్రధాన సమస్యల పరిష్కారానికి నిర్దిష్ట హామీలేవీ ఇచ్చిన దాఖ లాల్లేవు.

ఇక పవన్ కళ్యాణ్ అయితే పోలవరం, కైకలూరు సభల్లో పోలవరం సీటు జనసేన, కైకలూరు సీటు బిజెపికి ఎందుకిచ్చారో చెప్పుకొచ్చారు. పోలవరం పనులు పూర్తి చేయడంతోపాటు నిర్వాసితుల ను ఆదుకునేందుకు ఇక్కడ నుంచి జనసేన పోటీ చేస్తుందని గొప్పగా చెప్పుకొచ్చారు. అంతవరకూ బాగానే ఉంది. వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించినట్లు కాకుండా తాము కచ్చితంగా నిర్వాసితులను ఆదుకుంటామని, అయితే దీనికి రాష్ట్ర ప్రజల సహకారం అవసరమని చావు కబురు చల్లగా చెప్పారు. సహకారం మాటున పన్నుల భారం ప్రకటించడం అందరినీ విస్మయపర్చింది. ఓపక్క భిచ్చమెత్తి అయినా నిర్వా సితులను ఆదుకుంటామన్న పవన్ వ్యాఖ్యలపై తాము భిచ్ఛ గాళ్లమా అంటూ నిర్వాసితులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ పరిహారం గురిం చి పోలవరం జాతీయ ప్రాజెక్టు అయినందున కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని సంప్రదించడం లేదా నిలదీయడం వంటివి చేయడం మాని రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజానీకంపై పోలవరం ప్రత్యేక సెస్ విధిస్తామని ప్రకటిం చడం సర్వత్రా చర్చనీయాంశమైంది. అంటే అధికారంలోకి రాకముందే తాము కేంద్రం నుంచి చేయాల్సిన పనుల గురించి చేతులెత్తేసి ప్రజలపై పన్నుల భారాలు ప్రకటిస్తు న్నారంటే.. అధికారంలోకొచ్చాక రోడ్లు వేయాలన్నా.. అభివృద్ధి పనులు చేపట్టాలన్నా డెవలప్‌మెంట్ సెస్ విధిస్తా రేమోననే విమర్శలు విన్పిస్తున్నాయి. అదే సమయంలో భిచ్చమెత్తడం కాదు.. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని నిలదీ యాలని నిర్వాసితులు ఘం టాపథంగా చెబు తున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో సర్వస్వం కోల్పోతున్న తమను ఆదుకుంటామంటూ ఇప్పటి వరకూ దేవుళ్లుగా అభివర్ణించారని, ప్రస్తుతం పవన్ తమను భిచ్చగాళ్లుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇక కొల్లేరు విషయంలోనూ కైకలూరులో పవన్ వ్యాఖ్యలు సర్వత్రా చర్చనీయాంశమయ్యాయి. కొల్లేరు కాంటూరు సమస్య పరిష్కారానికి కేంద్రం సహకారం అవసరమని, అందుకే కైకలూరు సీటును బిజెపికి ఇచ్చామనడం విస్మయం కల్గిస్తోంది. ఎందుకంటే 2014 నుంచి 2019 వరకూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వమే ఉంది. కైకలూరులోనూ బిజెపి నుంచి ఎంఎల్‌ఎగా గెలుపొందిన ప్రస్తుత అభ్యర్థి కామినేని శ్రీనివాస్ ఉన్నారు. ఆయన రాష్ట్ర మంత్రిగా కూడా పని చేశారు. మరి ఆ సమయంలో కొల్లేరు కాంటూరు సమస్యను బిజెపి ప్రభుత్వం ఎందుకు పరిష్కరించలేదో పవన్ స్పష్టం చేయాలని కొల్లేరువాసులు కోరుతున్నారు. ఆ ఐదేళ్లలో చేయలేకపోయినా తర్వాత కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమే అధికారంలో ఉంది. నిజంగా కొల్లేరువాసులపై ప్రేమ ఉండి, వారి సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికే చర్యలు తీసుకుని ఉండొచ్చుగా అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తానికి పోలవరం, కొల్లేరు అంశాల్లో పవన్ వ్యాఖ్యలు కూటమికే నష్టం కల్గించేలా ఉన్నాయని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

-వివిఎస్‌వి.ప్రసాద్